## ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని | యోగః | రో॥లు | యోగము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మృగ | ఆశ్లేష | హస్త | అనూ | ఉ.షా | శత | ఆనందః | 15 | కార్యసిద్ధి |
| భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | కాలదండ | 27 | కార్యసిద్ధి |
| కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | ధూమ్రః | 8 | ధననష్టం |
| రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవతి | ధాత్రీ | 4 | కార్యసిద్ధి |
| మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | సౌమ్యః | 30 | సర్వసౌఖ్యం |
| ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ధ్వాంక్ష | 5 | కార్యహాని |
| పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | ధ్వజ | 10 | కార్యసిద్ధి |
| పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | శ్రీవత్స | 3 | లాభం |
| ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | వజ్రః | 2 | కార్యహాని |
| మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ఆర్ద్ర | ముద్గర | 1 | కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | ఛత్ర | 3 | స్త్రీలాభం |
| ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | మిత్రమ్ | 5 | మిత్రలాభం |
| హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్లే | మానస | 2 | కార్యలాభం |
| చిత్త | జ్యేష్ఠ | అభి | పూభా | భర | ఆర్ద్ర | మఘ | పద్మః | 1 | ఐశ్వర్యప్రదం |
| స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | లంబః | 3 | కష్టం నష్టం |
| విశాఖ | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | ఉత్పాత | 4 | ద్రవ్యనాశం |
| అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | మృత్యుః | 10 | సర్వదర్శనం |
| జ్యేష్ఠ | అభి | పూ.భా. | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | కాల | 5 | అవమానం |
| మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | సిద్ధః | 7 | కార్యసిద్ధి |
| పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | శుద్ధి | 6 | పనియగును |
| ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్రే | హస్త | అనూ | అమృతమ్ | 2 | కార్యసిద్ధి |
| అభి | పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | ముసల | 8 | దుఃఖం |
| శ్రవ | ఉ.భా. | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | గదా | 40 | చెరుపు |
| ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | మాతంగః | 2 | అశ్వ,లాభం |
| శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | రాక్షసః | 9 | మిత్రకలహం |
| పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | చరః | 8 | దుర్వార్తలు |
| ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | స్థిర | 3 | మిశ్రమలాభం |
| రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | వర్ధమానః | 10 | శివదర్శనం |

## గౌరీ పంచాంగము

### పగటి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2. | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3. | విషం | ఉద్యో | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4. | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5. | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6. | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 7. | అమృ | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| 8. | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| 2. | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 3. | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 4. | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 5. | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 6. | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 7. | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 8. | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

### రాహుకాలము

| | | |
|---|---|---|
| ఆది | సా | 4.30 ల 6.00 |
| సోమ | ఉ | 7.30 ల 9.00 |
| మంగళ | మ | 3.00 ల 4.30 |
| బుధ | మ | 12.00 ల 1.30 |
| గురు | మ | 1.30 ల 3.00 |
| శుక్ర | ఉ | 10.30 ల 12.00 |
| శని | ఉ | 9.00 ల 10.30 |

### గుళికా కాలము

| | | |
|---|---|---|
| ఆది | మ | 3.00 ల 4.30 |
| సోమ | మ | 1.30 ల 3.00 |
| మంగళ | మ | 12.00 ల 1.30 |
| బుధ | ఉ | 10.30 ల 12.00 |
| గురు | ఉ | 9.00 ల 10.30 |
| శుక్ర | ఉ | 7.30 ల 9.00 |
| శని | ఉ | 6.00 ల 7.30 |

వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

## యమగండము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఆది | మ 12.00 | ల | 1.30 | గురు | ఉ 6.00 | ల | 7.30 |
| సోమ | ఉ 10.30 | ల | 12.00 | శుక్ర | మ 3.00 | ల | 4.30 |
| మంగళ | ఉ 9.00 | ల | 10.30 | శని | మ 1.30 | ల | 3.00 |
| బుధ | ఉ 7.30 | ల | 9.00 | | | | |

## జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగశిశువు జన్మించిన – 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన – 11 రోజులు పురిటిమైల.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే – తండ్రికి.
4. 7,8,9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకీయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్జ్యము, యమగండము, అతిగండము, రాహుకాలములో శిశువు జన్మించిన (దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతి చేయాలి. నామకరణం చేస్తే తప్పనిసరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా, స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

**ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.**
**ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసిక మైల పోదు.**

## నక్షత్ర జనన ఫలితాలు

| నక్షత్రం | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| అశ్విని | తండ్రికి దోషము | దోషం లేదు | దోషం లేదు | దోషము లేదు |
| భరణి | దోషము లేదు | దోషము లేదు | పురుష జననమైన తండ్రికి శిశువునకు, స్త్రీ జననమైన తల్లికి శిశువునకు దోషం | దోషము లేదు |
| కృత్తిక | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| రోహిణి | మేనమామకు దోషము | తండ్రికి దోషము | తల్లికి దోషము | దోషము లేదు |
| మృగశిర | దోషము లేదు | దోషము లేదు. | దోషము లేదు | దోషము లేదు |
| ఆరుద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పునర్వసు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పుష్యమి | మేనమామకు దోషము | తల్లిదండ్రులకు దోషము | దోషము లేదు | దోషము లేదు |
| ఆశ్లేష | దోషము లేదు | తండ్రికి దోషము | తల్లికి దోషము | తండ్రికి శిశువునకు దోషము |
| మఖ | శిశువునకు తండ్రికి దోషము | దోషము లేదు | మగ శిశువు జన్మించిన తండ్రికి దోషము | దోషము లేదు |
| పూర్వఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తర ఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| హస్తా | దోషము లేదు | దోషము లేదు | పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి సామాన్య దోషము | దోషము లేదు |
| చిత్త | తండ్రికి దోషము | తల్లికి దోషము | సోదరులకు దోషము | దోషము లేదు |
| స్వాతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| విశాఖ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| అనూరాధ | దోషము లేదు | దోషము లేదు | దోషములేదు | దోషము లేదు |
| జ్యేష్ఠా | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము |
| మూల | పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని | పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము | పుత్రుడు జన్మించిన ధన నష్టము, పుత్రిక జన్మించిన పితృ పక్షమునకు నకు హాని కలుగును | పుత్ర జననమైన సామాన్య దోషము పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని |
| పూర్వాషాఢ | స్వల్ప దోషము | స్వల్పదోషము | దోషము లేదు | స్వల్పదోషము |
| ఉత్తరాషాఢ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శ్రవణం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ధనిష్ఠ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శతభిషం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పూర్వాభాద్ర | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరాభాద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| రేవతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | తండ్రికి దోషం |

కొండకంటే నింద బరువైంది.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

## దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

| దిక్కులు | దిక్కులను పాలించువారు | దిక్పాలకుల భార్యలు | దిక్పాలకుల వాహనములు | నివసించు పట్టణములు | ధరించు ఆయుధములు |
|---|---|---|---|---|---|
| తూర్పు | ఇంద్రుడు | శచీదేవి | ఏనుగు | అమరావతి | వజ్రము |
| ఆగ్నేయము | అగ్నిహోత్రుడు | స్వాహాదేవి | పొట్టేలు | తేజోపతి | శక్తి |
| దక్షిణము | యముడు | శ్యామలాదేవి | మహిషము | సంయమని | దండము |
| నైరుతి | నైరుతి | దీర్ఘాదేవి | నరుడు | కృష్ణాంగన | కుంతము |
| పడమర | వరుణుడు | కాళికాదేవి | మకరము | శ్రద్ధాపతి | పాశము |
| వాయవ్యం | వాయువు | అంజనాదేవి | లేడి | గంధనపతి | ధ్వజము |
| ఉత్తరము | కుబేరుడు | చిత్రలేఖ | గుఱ్ఱము | అలకాపురి | ఖడ్గము |
| ఈశాన్యం | సాంబమూర్తి | పార్వతీదేవి | వృషభము | కైలాసము | త్రిశూలము |

## ఆకస్మిక అదృష్టం, ధన లాభం, పుట్టుమచ్చల ఫలితాలు

పుట్టుమచ్చలు రెండు రకాలు. నల్లరంగు పుట్టుమచ్చలు, ఎరుపురంగు పుట్టుమచ్చలు. శరీర భాగంలో కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఏర్పడటం వల్ల ధన ప్రాప్తి, అదృష్టం కలుగుతాయని కొందరి నమ్మిక. పుట్టుమచ్చలకు సంబంధించిన శాస్త్రములో కూడా ఎన్నో విధాలుగా ఫలితాలు తెలియజేయ బడ్డాయి. ఈ పుట్టుమచ్చలు అదృష్టాన్ని మోసుకొస్తాయని ఎదురు చూడడం నిరాశకు దారి తీస్తుంది. మానవ జీవితంపై ఈ పుట్టుమచ్చల ప్రభావం శూన్యం. కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఉండడం వల్ల అందంగా కనిపించవచ్చు. ఇది కాదనలేని విషయం. కొన్ని పుట్టుమచ్చలు పెద్దవిగా ఉండి వికారంగా ఉంటాయి. మనిషి అందాన్ని చెడగొడతాయి. అలాంటి వాటిని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నిర్మూలించడం ఉత్తమం. జీవితంలో అదృష్ట దురదృష్టాలకు ఈ పుట్టుమచ్చలకు ఎంత మాత్రం సంబంధం లేదు.

## అవయవాలు అదురుట వలన ఫలితాలు ఏమిటి?

శరీరంలో వాతం-వేడి పైత్యం అధికంగానున్నప్పుడు లేక వాటి పాళ్ళు సక్రమంగా లేక సమతుల్యం లోపించినప్పుడు, కొన్ని తేడాలు రావడం సహజం. అప్పుడు శరీరం లోని అవయవాలు అదురుట జరుగుతుంది. కుడి కన్ను అదిరితే ఓ ఫలితం ఎడం కన్ను అదిరితే ఓ ఫలితం ఉంటుందని శాస్త్రము. ఈ శాస్త్రం నిర్ణయించే నాటి యుగ ధర్మం పరిస్థితులు - మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరు. మనుషులలో ఉన్న ఆధ్యాత్మిక శక్తి శరీరం, మనస్సులను ఆవరించి ఉండేవి. శరీరంలోని ప్రతికుండలి ఉద్దీప్తమై ఉండేది.

న్యాయానికి, ధర్మానికి, దేవుడికి దగ్గరగా నడిచిన జీవితాలు అవి. భవిష్యత్తును కొన్ని సందర్భాలలో "అశరీరవాణి" వినిపించేది. (**ఉదా :** కంసుని మరణహేతువు అశరీరవాణి తెలియజేయుట) ఆనాటి దేశకాలమాన పరిస్థితులను అనుసరించి మనుషులకు అంతర్గతంగా ఆధ్యాత్మిక శక్తి అధికంగా ఉండేది కనుక అవయవాలు అదురుట వలన ఫలితాలు - శాస్త్ర సమ్మతమైనది. ఆనాటి ధనుర్విద్యను కూడా ఓ ఉదాహరణకు తీసుకుంటే బాణం మనసు అనుకున్న చోటుకు వెళ్ళేది. మేఘాలు అగ్ని వర్షాలు, వాయు వర్షాలు కురిపించేవి. ఇప్పుడు ధనుర్విద్యతో వంద మీటర్ల లక్ష్యాన్ని ఛేదించడానికి వెయ్యి రకాల అగచాట్లు పడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. ధనుర్విద్య, పుట్టిన ఈ ఖండంలో ద్రోణాచార్యులు శిష్యులగు అర్జునుడు, మహారథుడైన కర్ణుడు పరాక్రమం చూపి ధనుర్విద్యకు, అధర్వణ వేదానికి ఎనలేని కీర్తితెచ్చారు. ఆనాటి పరిస్థితులు ఇప్పుడున్నాయా లేవు. ధనుర్విద్యలో (ఆర్చరీ)లో మన దేశం, ఖండం వెనుకబడి ఉన్నాయి. ఇతర దేశాల వారికి మెడల్స్ వచ్చినా, వాళ్ళు ఛేదించింది వంద మీటర్లు. మహా అయితే రెండు వందల మీటర్లు. దీనికి కారణం ఒక్కటే యుగధర్మం మారింది. కనుక అవయవాలు అదరటం వల్ల చెడు ఫలితాలు గాని మంచి ఫలితాలు గాని లేవు. ఇది పైత్య, వాత, పిత్త, వేడి సంబంధితమైనవిగానే గ్రహించాలి. ఆ మధ్య ఓ అమ్మాయి ఎడమ కన్ను అదిరింది. మంచి సంబంధం వస్తుందని అందుబాటులో ఉన్న సంబంధాన్ని తిరస్కరించినది. మంచి సంబంధం రాలేదు. ఉన్నది పోయింది. ఇంతవరకు పెళ్ళి కాలేదు. ఎడమ కన్ను మాత్రం అదురుతూనే ఉంది. తాళ్ళూరు గ్రామంలో ఓ పెద్దమనిషి కుడి కన్ను అదిరిందని, అదృష్టం పట్టనున్నదని భావించి పేకాటలో కూర్చున్నాడు. కళ్ళజోడు తప్ప అన్నీ పేకాటలో పోయాయి. కనుక ఇలాంటి అదురుళ్ళకు ఎలాంటి విలువ లేదు. కృషిచేసే వాళ్ళకు దైవానుగ్రహం, గ్రహస్థితి అనుకూలిస్తుంది. వాస్తవ పరిస్థితులు గమనించి నిర్ణయాలు తీసుకోండి. మేలు జరుగుతుంది.

## బల్లిపాటు శకునాలు - తొండపాటు శకునాలు

బల్లి శరీరం మీద ఏ భాగంలో పడినా ఎటువంటి చెడు ఫలితము లేదు. తినే పదార్థాలలోగాని, భోజనంలోగాని బల్లిపడితే ప్రమాదం. తగిన జాగ్రత్తలు అప్పుడు తీసుకోండి. తొండ శరీరంపై ఏ భాగంలో పడినా ఏ రకమైన మంచి ఫలితం గాని, చెడు ఫలితం గాని లేదు. తొండ కరిస్తే


Copyright © 2011 mulugu.com All Rights Reserved

ప్రమాదం కావచ్చు. వైద్యుడిని సంప్రదించుట మేలు. మనల్ని అనుక్షణం ద్వేషించే వ్యక్తులు మనసులో ఏదో పెట్టుకొని అభినందన పూర్వకంగా దీవించడం, కరచాలనం చేయడం, భుజం మీద చేయి వేయడం వంటి కృత్రిమ హావభావ నటనాచారుల పిల్ల చేష్టల వల్ల కొన్ని చెడు ఫలితాలు సంభవించవచ్చు. నా సెల్‌ఫోన్ ఎప్పుడూ రిపేరు వస్తుందిరా. నీ సెల్‌ఫోన్ టాప్. అస్సలు రిపేరు రాదు. దేనికయినా పెట్టిపుట్టాలిరా. ఇక అంతే. సెల్‌ఫోన్ 24 గంటల్లో పోతుంది. ఇలాంటి వైషమ్యం గలిగిన విషమనస్కులైన వ్యక్తులు ఎదురురావడం వల్ల, వీళ్ళ దృష్టి వల్ల ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది. నిత్యం ఇలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. శకునాలు వీళ్ళని బట్టి నిర్ణయించుకోగలిగితే మేలు. పాపం బల్లులూ – తొండలూ పురుగు మందు కొడితే చచ్చిపోయేవి. చిన్న చిన్న కీటకాలను తింటూ బతికేవి. వాటి వల్ల ఇబ్బందులు లేవు. విష మనస్కులై, స్నేహం నటించేవారే అసలైన శత్రువులు. వాళ్ల వల్లనే శుభాశుభాలు నిర్ణయించాలని నా అభిప్రాయం.

## వివాహం-పరిశీలించవలసిన ప్రాథమిక ముఖ్య అంశాలు తీసుకోవలసిన నిర్ణయాలు

వివాహం అనగానే అనేక విషయాలు చర్చకు వస్తాయి. అందులో జాతకాలు కలవడం కూడా ఒకటి. ఇటీవలి కాలంలో జాతకాలకు ప్రాముఖ్యత ఇవ్వడం అధికం అయింది. శాస్త్రపరంగా ప్రయోజనాలు పొందాలని జ్యోతిష శాస్త్రాన్ని నమ్మడంలో తప్పులేదు. వధూవరుల జాతకాలలో ప్రాథమిక అంశాలు, సూత్రాలు సరిపోవాలి. దశాబలం ఇద్దరికీ బాగుండాలి. దశలు శత్రు దశలు కారాదు. కొన్ని సందర్భాలలో షష్టాష్టకాలు ఉన్నా ఇబ్బంది లేదు. షష్టాష్టక దోషం అందరికీ, అన్నింటికీ వర్తించదు. ప్రపంచం నలుమూలలా దేశ విదేశాలలో, ఖండాతరాలలో వివాహం చేసుకునే ఆచారం ఉన్న రోజుల్లో, గణ పొంతన, యోని పొంతన అవసరపడేవి. ఇప్పుడు ఆ స్థితి లేదు. ఎక్కడైనా, భారతీయుల్ని, స్వరాష్ట్రం వాళ్ళనే చేసుకుంటున్నారు. వధూవరుల జాతకంలో నూటికి నూరుపాళ్ళు అన్నీ కలవడం అసాధ్యం. జరగని పని. పార్వతీ పరమేశ్వరులకే ఇది పరిమితం. ప్రాథమిక సూత్రాలు – ప్రాథమిక అంశాలు కలిస్తే చాలు. దశల బల విరోధం లేకుంటే – అన్యోన్యత బాగుంటుంది. వివాహం అంటేనే రెండు పరస్పర విరుద్ధమైన జాతకాల కలయిక అనునది ప్రధానంగా గుర్తుంచుకోవాల్సిన అంశము. యోని పొంతన ఆటవికులకు – ఆటవికులకు మధ్య సంబంధాల కొరకు పరిశీలించేది. జంతు పొంతన కూడా ఇదే. ఇవన్నీ ఇప్పుడు జాతకాలలో పరిశీలించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. పూర్వం ఆఫ్రికా ఖండంలో వివాహం చేసుకోవాలని నిశ్చయించినప్పుడు ఆ రాజు ఆస్థానంలోని విద్వాంసులు ఇవి పరిశీలించేవారు. మన ప్రాంతం, జాతి–కానప్పుడు ఈ విషయాలు పరిశీలించాలి. జ్యోతిష శాస్త్ర సలహాలు వివాహ సందర్భంగా ఉపయోగపడేవి. శాస్త్ర ప్రయోజనాలు సాధారణ జనులకు మేలు చేయడానికేనని గ్రహించాలి. దురదృష్టవశాత్తూ శాస్త్ర ప్రయోజనాలు – శాస్త్రం సరిగా తెలియనివాళ్ళ వల్ల, సామాన్య జనం నష్టపోతున్నారు. అది అవాంఛనీయం. వివాహం తప్ప మిగిలిన సందర్భాలలో కనిపించిన ప్రతివాళ్ళకూ మీ జాతకం చూపించి కాలక్షేపం చేసుకోండి. (అలవాటున్న వాళ్ళు) దయచేసి వివాహ సందర్భంగా జాతకాలు మాత్రం శాస్త్రం సక్రమంగా తెలిసిన సిద్ధాంతులకే చూపించండి. మీరు తీసుకునే నిర్ణయాల ప్రభావం మీ వంశంపై ఉంటుందని గ్రహించగలరు.

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము



*దోషము పారద్రోలి – సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ – వాస్తు దోషము వున్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక – గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ఠ ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం – అటుకులు నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే అనారోగ్య నివారణకు – విద్యాభివృద్ధికి – గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణకు, ఆరోగ్యమునకు – స్త్రీల ఆరోగ్యానికి, వేపచెక్కతో, ఆకస్మిక ఉపద్రవ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు ...*


Copyright © 2011 mulugu.com All Rights Reserved
MULUGU.COM

### నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

| పేరు-మొదటి అక్షరం | నక్షత్రం-రాశులు | గణ | జంతువు | నాడి |
|---|---|---|---|---|
| చూ చే చో లా | అశ్విని 4పా మేషం | దేవ | గుర్రం | ఆది |
| లీ లూ లే లో | భరణి 4పా మేషం | మను | ఏనుగు | మధ్య |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం 2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మను | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం 3-4 పా మిథునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం జ్ఞ ఛ్ఛ | ఆరుద్ర 4పా మిధునం | మను | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిధునం 4వ పా కర్కాట | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మూ టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మనుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం 2-3-4పా కన్య | మను | గోవు | ఆది |
| పూ ష ణ త | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్ర 1-2పా కన్య 3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా | స్వాతి 4పా తుల | దేవ | దున్న | అంత్య |
| తీ తూ తే తో | విశాఖ 3పా తుల 4పా వృశ్చిక | రాక్షస | పులి | అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చిక | దేవ | లేడి | మధ్య |
| నో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యొ భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మను | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1వపా ధనుస్సు 2-3-4పా మకరం | మను | ముంగిస | అంత్య |
| జూ జె జో జ | అభిఖత్ మకరం | - | - | - |
| ఖ ఖు ఖి ఖో | శ్రవణం 4పా మకరం | దేవ | కోతి | అంత్య |
| గా గీ గూ గే | ధనిష్ఠ 1-2 పా మకర 3-4 పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1-2-3 పా కుంభం 4వ పా మీనం | మను | సింహ | ఆది |
| దూ ఞ ఝ థా | ఉ॥భాద్ర-4పా మీనం | మను | గోవు | మధ్య |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

## శ్రీ ఖరనామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

04.05.2011 బుధవారం నుండి 29.05.2011 ఆదివారం వరకు కర్తరీ. ఈ కర్తరీ కాలంలో గృహప్రవేశ, గృహ నిర్మాణాదులు, శంఖుస్థాపనలు చేయరాదు. మే 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు డొల్లుకర్తరీ.

## మౌఢ్యమి నిర్ణయం (మూఢమి)

**గురుమౌఢ్యమి-** శ్రీ వికృతినామ సంవత్సర ఫాల్గుణ బహుళ సప్తమి శుక్రవారము అనగా 25.03.2011 నుండి 26.04.2011 వరకు గురుమౌఢ్యమి.ఈ ఖరనామ సంవత్సరంలో గురుమౌఢ్యమి త్యాగమవును.

**శుక్రమౌఢ్యమి-** శ్రీ ఖరనామ సంవత్సరంలో తేది. 22.07.2011 శుక్రవారం నుండి 18.09.2011 ఆదివారం వరకు శుక్రమౌఢ్యమి. ఈ శుక్రమౌఢ్యమి కారణంగా దేశారిష్ట సంఘటనలు జరుగుతాయి. జల ఉపద్రవాలు, ప్రకృతి భీభత్సాలు సంభవం. శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తుంది. వ్యవసాయానికి, పంటలకు ప్రతికూల కాలం.

**పుష్కర నిర్ణయము -** 08.05.2011 శ్రీ ఖరనామసంవత్సర వైశాఖ శుద్ధపంచమి తత్కాల షష్ఠి ఆదివారం తెల్లవారుఝామున 2.48ని॥లకు బృహస్పతి మేషరాశిలో ప్రవేశించుటచే గంగానది పుష్కరాలు ప్రారంభమగును. 08.05.2011 నుండి 20.05.2011 నుండి గంగానది పుష్కరాలు. ఈ పుణ్య దినములలో గంగానదిలో స్నానమాచరించుట పితృదేవతలకు పిండ ప్రదానములు, దాన ధర్మములు చేయుట మంచిది.

**మకర సంక్రమణ పుణ్యకాలం -** 14.01.2012 శ్రీ ఖరనామ సంవత్సర పుష్య బహుళ పంచమి తత్కాలషష్ఠి తెల్లవారుఝామున 5.50.ని॥లకు(తెల్లవారితే ఆదివారం) రవి మకరరాశిలో ప్రవేశించుటచే మకర సంక్రమణ పుణ్యకాలం.


Copyright © 2011 mulugu.com All Rights Reserved

## శ్రీ ఖరనామ సంవత్సర గ్రహణములు 2011-2012

### 01.06.2011 బుధవారం - పాక్షిక సూర్యగ్రహణం :

శ్రీ ఖరనామ సంవత్సర, ఆషాఢ అమావాస్య బుధవారం 01-06-2011నాడు. పాక్షిక సూర్యగ్రహణం. కృత్తిక నక్షత్రములో వృషభరాశిలో ఈ గ్రహణము ఏర్పడుతుంది. ఇది భారతదేశంలో కన్పించదు. ఈ గ్రహణము కెనడా, అలస్కా, అట్లాంటిక్ సముద్ర ప్రాంతంలో కనిపిస్తుంది. చైనాలోని కొన్ని ప్రాంతాలలో కన్పించును. ఈ గ్రహణము కెనడా 20.27.00 నుంచి 22.29.54 వరకు కన్పించును. ఈ గ్రహణ ప్రభావము వలన కెనడా, చైనా, అట్లాంటిక్ తీరప్రాంతములకు అరిష్టకాలం. చైనాలో జల ఉపద్రవాలు సంభవించును.

### 15.06.2011 బుధవారం - సంపూర్ణ చంద్రగ్రహణం :

శ్రీఖరనామ సంవత్సరం, జ్యేష్ఠ పౌర్ణమి బుధవారంనాడు రాహుగ్రహస్త ఖచ్ఛన్న చంద్రగ్రహణం 15.06.2011 నాడు ఈ గ్రహణం జ్యేష్ఠ, మూల నక్షత్రములో వృశ్చిక, ధనూ రాశులలో ఏర్పడుతుంది. ఈ గ్రహణము భారతదేశములో రాత్రి 11.30ని॥ల నుంచి 1.23.20 వరకు కన్పించును. వృశ్చిక, ధనూ రాశి, 24 నక్షత్రముల వారు శాంతి ప్రక్రియలు చేయించుకోవాలి. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఆస్ట్రేలియాలకు తూర్పు, ఆసియా దేశాలకు ప్రతికూల కాలం. న్యూజిలాండ్‌లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించును.

### 01.07.2011 శుక్రవారం - పాక్షిక సూర్యగ్రహణం :

శ్రీ ఖరనామ సంవత్సరంలో జ్యేష్ఠ అమావాస్య 01.07.2011 శుక్రవారం నాడు పాక్షిక సూర్యగ్రహణం. ఈ గ్రహణం భారతదేశంలో కన్పించదు. అయినను అన్ని రాశుల వారు, నక్షత్రాల వారు శాంతిక్రతువులు చేయించుకోవడం చెప్పదగిన సూచన. అంటార్కిటిక్ సముద్ర తీర ప్రాంతం, దక్షిణాఫ్రికాలో ఈ గ్రహణం కన్పించును.

### 25.11.2011 శుక్రవారం - పాక్షిక సూర్యగ్రహణం :

శ్రీ ఖరనామ సంవత్సరంలో కార్తీక అమావాస్య 25.11.2011 శుక్రవారం నాడు పాక్షిక సూర్యగ్రహణం. ఈ గ్రహణం భారతదేశంలో కన్పించదు. అయినను అన్ని రాశుల వారు, నక్షత్రాల వారు శాంతిక్రతువులు చేయించుకోవాలి. ఈ గ్రహణం సౌత్ ఆఫ్రికా, అంటార్కిటికా, ఆస్మినియా ప్రాంతంలో కన్పించును. ఈ గ్రహణ ప్రభావం వల్ల దక్షిణాఫ్రికాకు ప్రతికూల కాలం.

### 10.12.2011 శనివారం - సంపూర్ణ చంద్రగ్రహణం :

శ్రీ ఖరనామ సంవత్సరం మార్గశిర పౌర్ణమినాడు అనగా 10.12.2011 శనివారం నాడు కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణము. ఈ గ్రహణము రోహిణీ, మృగశిర నక్షత్రములలో వృషభ, మిధున రాశులలో సంభవించును. ఈ గ్రహణము భారతదేశములో సాయంత్రము 6.10ని॥ల నుండి 9.59ని॥ల వరకు గ్రహణ ప్రభావం ఉంటుంది. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఆసియాలోని కొన్ని దేశాలకు, ఆస్ట్రేలియాకు , యూరప్‌ఖండాలకు ప్రతికూల కాలం. గ్రహణము ఏ నక్షత్రములో సంభవించినను, ఏ రాశిలో సంభవించినను 27 నక్షత్రముల వారు, 12 రాశుల వారు శివాలయములో సర్పసూక్త సహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించుకోవడం చెప్పదగిన సూచన.

మన పూర్వీకులు స్పష్టంగా గుణించే గ్రహణాలు వాటి వివరాలు నేటి ఆధునిక ప్రపంచంలో కూడా ఆదర్శప్రాయమైనది. ఈ గ్రహణాల గురించి నాసా.కాం వివరంగా పొందుపరిచారు. ఇది భారతదేశానికి గర్వకారణం.

## వాస్తు - జ్యోతిష్యం

ఇల్లు కట్టుకునేటప్పుడు వాస్తు చూపించుకోవటం ఒక ఆనవాయితీ. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు వాస్తు మీద అభిమానం పెరిగింది. వాస్తు శాస్త్రవేత్తలు కొంతమంది జ్యోతిష్యం లేదు. గ్రహాలు లేవు. సర్వం వాస్తుమయమే అని ఘంటాపథంగా చెప్పి ప్రజల నుంచి ధనం బాగా రాబట్టారు. శాస్త్రం చెప్పి డబ్బు తీసుకోవడంలో తప్పులేదు. కానీ గోరంత వాస్తు శాస్త్రాన్ని కొండంతగా పర్వతాలుగా చూపించి ఆశ చూపి భయపెట్టడమే ధ్యేయంగా కొందరు శాస్త్రవేత్తలు నడుస్తున్నారు. ఇంజనీరు కావాలన్నా, డాక్టరుగా ఎదగాలన్నా వాస్తు సరిగ్గా ఉన్న ఇళ్ళలో ఉండాలని ఒక్కొక్క వృత్తికి ఒక్కొక్క ఇంటిలో ఉండాలని నిర్దేశించారు. జ్యోతిష శాస్త్రం అనంతమైనది జీవితంలో ప్రతి సందర్భంలోనూ అవసరమైనది. వాస్తు కూడా జ్యోతిష శాస్త్రాన్ని ఆశ్రయించుకున్నదే. ఎందుకంటే శుభలగ్నం లేకుండా శంకుస్థాపన చేయలేరు. సింహద్వారం పెట్టలేరు. హైదరాబాదు జంటనగరాలలో వాస్తు పేరిట విశృంఖల వ్యాపారం జరిగింది. లక్షలలో కాదు కోట్లలో వాస్తు శాస్త్రవేత్తలు సంపాదించారు. వీళ్ళు చెప్పిన విధంగా వాస్తు ప్రకారం నిర్మాణం చేసినా లక్షల అపార్ట్‌మెంట్‌లు నేడు శిథిలావస్థలో ఉన్నాయి. కొనే దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. బిల్డర్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వాళ్ళు తీవ్రంగా నష్టపోయారు. అంతకు ముందు వాళ్ళ జీవితం ఎంతో వైభవంగా ఉంది. వాస్తు ప్రకారం సరియైన ఇళ్లలో ఉన్నా బిల్డర్‌లు, కాంట్రాక్టర్‌లు, రియర్ ఎస్టేట్ వ్యాపారులు నూటికి తొంభైశాతం దివాలా తీశారు. ఇళ్లుగానీ, భూములుగానీ కొనేవాళ్లు లేరు. ఒకప్పుడు లక్షలలో, కోట్లలో పలికిన అపార్టుమెంట్‌లు నేడు కొనే దిక్కు లేక జడలు విరబోసుకున్న దెయ్యాలాగా మిగిలి ఉన్నాయి. కొంతమంది బిల్డర్‌లు దేశం వదిలి పారిపోయారు. కొంతమంది ఎవరూ గుర్తుపట్టకుండా మారువేషాలలో తిరుగుతున్నారు. సెల్‌ఫోన్‌లు స్విచ్ ఆఫ్ అయిపోయాయి. కొంతమంది ఆత్మహత్య చేసుకున్నారు. కొంతమంది ఐ.పి. పెట్టారు. మరికొంతమంది ఊళ్ళు వదిలి పారిపోయారు. అపార్ట్‌మెంట్‌లు కట్టలేక, వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి వాస్తు శాస్త్ర వైభోగం ఏమైనట్లు ? వాస్తు శక్తి ఎందుకని అపార్టుమెంట్‌లను కొనిపించ లేకపోతుంది. శాస్త్రం అంటూ ఒకటి ఉంటే సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నా అది జరిగి తీరాలి కదా! పోనీ ఫలానా అప్పుడు అమ్ముడు పోతాయి. అని ఫలానా అప్పుడు అమ్ముడు పోవు అని వాస్తు శాస్త్రం ఎందుకు చెప్పలేకపోయింది ?


Copyright © 2011 mulugu.com All Rights Reserved

వాస్తు శాస్త్రానికి ఎటువంటి శక్తి ప్రభావం లేదని చెప్పటానికి కొన్ని వేల ఉదాహరణలు ఉన్నాయి. ఉదాహరణకు ముఖ్యమైన విషయం గౌరవనీయులు దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు హైదరాబాదులోని సోమాజీగూడ సి.యమ్. క్యాంపు ముఖ్యమంత్రి కార్యాలయంలో నివసించారు. ఆయన ఎలాంటి వాస్తు మార్పులు చేయలేదు. అదే ఇంట్లో ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు, ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్ ప్రమాదానికి గురి అయ్యారు. మనిషి జీవితాన్ని నిర్దేశించేది జ్యోతిష్యమే గానీ వాస్తు కాదు. ఆయన రాహుమహర్దశలో ముఖ్యమంత్రి అయ్యారు. రాహుమహర్దశలో కేతువు అంతర్దశలో హెలికాప్టర్ ప్రమాదం సంభవించింది. ఈ విషయాన్ని జ్యోతిష శాస్త్రం ఒక సంవత్సరం ముందుగానే సూచించింది. వాస్తు శాస్త్రం ఏనాడు ఇలాంటి విషయాలు చెప్పలేదు. వాస్తును గుడ్డిగా నమ్మితే వచ్చేవి దుష్ఫలితాలే. ఇది కొంతమంది వాస్తు శాస్త్రవేత్తలను దృష్టిలో ఉంచుకుని చెప్పడం జరిగింది. కనుక ఇప్పటికి అయినా జ్యోతిష్యం గురించి నిత్యం విమర్శించే వాస్తు శాస్త్రవేత్తలు (కొందరు) వీధుల పాలు అయి అగచాట్లు పడుతున్న బిల్డర్‌లకు వారి వద్ద నుండి తీసుకున్న ధనాన్ని తిరిగి ఇస్తే కొంతమేలు. కనీసం మానవీయ కోణం అయినా కనబడుతుంది. ఎందుకంటే శాస్త్ర సంబంధం అయినటువంటి ఫలితం ఏమీ లేదు గనుక గౌరవనీయులైన దివంగత ముఖ్యమంత్రిగారు రెండుసార్లు ముఖ్యమంత్రి అవుతారని జ్యోతిష శాస్త్రమే చెప్పడం గమనార్హం.

## స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు

వివాహం కాని కన్యలు, వివాహితులు అయిన స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. వితంతువులు రుద్రాక్షలు ధరించవచ్చు. భర్త ఉన్న స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. ఇది శాస్త్ర విరుద్ధం. ఇది శైవ మత ప్రబోధిని. భర్త లేని స్త్రీలు అనగా వితంతువులు రుద్రాక్ష మాల ధరించవచ్చు. జపం చేసుకొనవచ్చు. చిన్న పిల్లలు, పురుషులు, ఏ వయస్సు వారు అయినా నిస్సంకోచంగా ధరించవచ్చు. కొన్ని కొన్ని రుద్రాక్షలు ధరించినప్పుడు నియమాలు పాటించాలి. ఇది శైవమత గ్రంథాలలో, శైవా గమనంలో రుద్ర సంహిత, లింగార్చన, పాశుపత మంత్ర విధి, మహాశివ పురాణం మొదలైన చాలా శైవ మత గ్రంథాలలో స్త్రీలు రుద్రాక్షలు ధరించకూడదు అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎంతోమంది శైవమతాచార్యులు ఈ విషయాన్ని తెలియజేశారు. నా అనువంశిక పరిజ్ఞానంలో షట్కాలు, శివ పూజా దురంధరులు అయిన మా తాత,ముత్తాతలు యావత్తు బంధుకోటి ఈ విషయాన్ని ధృవీకరించారు. ఇందులో మరో వివరణ కూడా ఉంది. శైవులు, వీరశైవులు, ఆరాధ్యులు, పండిత ఆరాధ్యులు, నియోగి లింగధారులు, జంగం దేవరులు, లింగాయితులు, లింగబలిజలు, ఒక్క లింగలు, విశ్వబ్రాహ్మణులు, పద్మశాలీలు ఈ కులముల యందు జన్మించిన స్త్రీలకు రుద్రాక్ష ధరించే అధికారం కలదు. కొక్కెం వేసుకున్న ఒక రుద్రాక్ష మాత్రమే ధరించాలి. లింగధారణ అనంతరం రుద్రాక్షమాల ధరించవచ్చు. ఇటీవల ఎంతోమంది ఈ విషయమై అడుగుతున్నారు. కనుక పాఠకులకు ఈ వివరణ ఇవ్వటం జరిగింది.

## శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి

| | | |
|---|---|---|
| 1) అష్టగణపతి పీఠం | : | వాస్తు దోషాలు నశిస్తాయి. అనవసర వివాదాలు పోతాయి. |
| 2) ఇంద్రాణి రూపు | : | రూపును మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్ర గ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి. |
| 3) కాలభైరవ రూపు | : | మెడలో ధరించాలి. శని దోషం పోయి జనాకర్షణ ఏర్పడుతుంది. |
| 4) మేధా దక్షిణామూర్తి రూపు | : | రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమమైనది. |
| 5) శక్తి కంకణం | : | వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యా రంగంలో మంచి స్థితి. |
| 6) పాశుపత కంకణం | : | ఉద్యోగప్రాప్తి - వివాహప్రాప్తి - ఆరోగ్యప్రాప్తి - విఘ్నాలు నశిస్తాయి. |
| 7) మహాపాశుపత కంకణం | : | శక్తివంతమైనది. ఉత్తమమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు. |
| 8) సౌర కంకణం | : | రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం. |
| 9) కుబేర కంకణం | : | మంచి శకునం - డబ్బులు దాచే చోట, వ్యాపార ప్రదేశంలో ఉంచటం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు. |


Copyright © 2011 mulugu.com All Rights Reserved
MULUGU.COM

శంభోమహాదేవ

# మానవ జీవితంపై నవగ్రహాల ప్రభావం (సంక్షిప్తంగా)

## సూర్యుడు (రవి)



ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యభగవానుడు నవగ్రహాలకు నాయకుడు అధిపతి. కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలకు అధిపతి. సింహరాజ్యాధిపతి సూర్యునకు అతి సమీపంలోకి గురు,శుక్ర గ్రహాలు వచ్చినప్పుడు గురుమౌఢ్యమి ఏర్పడుతుంది. రాహువుతో, కేతుగ్రస్తమైనా రవి గ్రహణం ఏర్పడుతుంది. ఇది అరిష్ట సూచన. రవి దశ నడుస్తున్నవారు, సింహరాశి వారు కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రముల వారు శివాలయంలో శాంతి చేయించాలి. (సర్పసూక్త సహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని చేయించాలి.) ఆరోగ్యానికి, అధికారానికి దర్పమైన జీవితానికి, సమాజంలో భయభక్తులు గల మానవులుగా జీవించడానికి రవి కారకుడు. విష జ్వరాలకు, కంటిరోగాలకు రవి కారకుడు, మంజిష్ఠ మూలిక సూర్యగ్రహానికి ఇష్టమైనది. సూర్యారాధనలో తర్పణం ముఖ్యమైనది. ఉదయం, సాయంత్రం, సూర్యాస్తమయంలోపు సూర్యునకు అర్ఘ్య ప్రదానం చేయాలి. (జలము) బాధ్యత గలవాళ్ళు తప్పక చేయవలసిన కార్యము. సమస్త ప్రాణికోటి మనుగడకు సూర్యుడే కారకుడు. రవి గ్రహ ప్రభావం చేత జాతకునకు అనువంశికంగా వచ్చే ప్రయోజనాలు, దుర్నిమిత్తాలు సంభవిస్తాయి. తరతరాలుగా వస్తున్న సిరిసంపదలను అనుభవించడానికి సూర్యుడే కారకుడు. విశేష భూదాన గుణం సూర్యుని వల్ల సంప్రాప్తిస్తుంది. జాతకుడు తాను తిని పదిమందికి పెట్టగలడు. ఇదేవిధంగా అనువంశిక, వృత్తి, వైద్యము, పదవి, ప్రజాప్రాతినిధ్యం సూర్యగ్రహము వలనే సంప్రాప్తిస్తాయి. ఎదుటి వాళ్ళపై ఆధారపడి జీవించే మనస్తత్వము సూర్యుని వల్ల ఏర్పడదు. ఆత్మగౌరవానికి, అహంకానికి, మితిమీరిన ఆత్మవిశ్వాసానికి రవియే కారకుడు. స్వయంకృతాపరాధాలు చాలా వరకు నష్టపరుస్తాయి. ఇష్టం లేని వాస్తవాలను వీళ్ళు గ్రహించరు. పొగడ్తలకు పొంగిపోవడం వీళ్ళ బలహీన లక్షణము. నిజాయితీ పరులు, సత్యవాదులు వీళ్ళ పక్కన ఉండలేరు. భజన పరులకే చోటు ఉంటుంది. కుజ, గురు, చంద్ర, బుధగ్రహములతో మిత్రత్వము గలిగిన వారు, శుక్ర, రాహు, కేతువులు, శత్రువులు కుమారుడైన శనితో బద్ధ వైరము కలిగినవాడు, రాచరికానికి సూర్యుడు కారకుడైతే అందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్యానికి శని కారకుడు.

మానవ జీవితంలో స్థిరమైన భావాలకు, సాంప్రదాయాలకు రవి కారకుడు. ఉన్నాలేకపోయినా బైటపడకుండా గంభీరంగా ఉంటారు. ఠీవిగా అనిపిస్తారు. విశేషమైన ఖర్చులు చేస్తారు. వీటిల్లో చాలా వరకు అపాత్రదానం అవుతాయి. వీళ్ళ పేరు మీద విద్యాసంస్థలు, చెరువులు, బావులు, అన్నదాన సత్రాలు, కళ్యాణ మంటపాలు, సేవా సదనాలు ఉంటాయి. శక్తి సామర్థ్యాలను అనుసరించి వీరి స్థిరచరాస్తుల ద్వారా ఆదాయం దాని కదే రావాలి. గాని వీళ్ళు డబ్బుల కోసం వెంపర్లాడరు. సుదీర్ఘమైన రాజకీయ జీవితానికి రవి గ్రహమే కారణం. ఎన్నికల్లో అడ్డదార్లు తొక్కరు. అంతేగాక ప్రజలతో సంబంధాలు ఉంటాయి గాని వాళ్ళతో కలిసి పోరు. పూర్వీకుల నుండి వస్తున్న ప్రజాబలం వల్లనే గెలుస్తారు. వీళ్ళకై వీళ్ళు రాజకీయ, ప్రజా జీవితాన్ని వృద్ధి చేసుకోరు. రాజకీయ పదవిని కూడా ప్రభుత్వ ఉద్యోగం మాదిరి చేస్తారు. ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. వంటి కేంద్ర సర్వీసులకు ఎంపిక అవడానికి సూర్యగ్రహణం చాలా ముఖ్యమైనది. వీళ్ళు ఉద్యోగం నిజాయితీగా చేస్తారు. నేరస్తులను వ్యక్తిగత శత్రువులుగా భావిస్తారు. ప్రభుత్వ ధనాన్ని వృధా చేయరు. పై అధికారుల మాట, మంత్రుల మాట వినరు. తనకు తోచింది చేయడమై తప్ప ఇతరుల సిఫారసుల ప్రభావం వీళ్ళ మీద పనిచేయదు. భార్య విషయంలో కూడా వీళ్ళు స్వతంత్రంగానే వ్యవహరిస్తారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఉంటాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వాళ్ళ అభిప్రాయాలకు విలువనిస్తారు. మొత్తం పోగొట్టుకని అప్పుల పాలయినా వీళ్ళు చెక్కు చెదరరు. ఆదుకునే వాళ్ళు ఉంటారు. నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వైద్యవృత్తిలో ఉన్నవారికి అనుకూలమైన సూర్యగ్రహ ప్రభావం చేత అపర ధనవంతరిగా పేరు గాంచుతారు. వైద్య విధానంలో నూతన విషయాలు కనుగొంటారు. మూలికల మీద చెట్లమీద, మంచి పరిజ్ఞానం ఉంటుంది. అల్లోపతిలో కూడా అద్భుతంగా రాణిస్తారు. బీద కుటుంహంలో పుట్టినా కష్టపడి చదివి అధికార పదవి చేపట్టడానికి రవి గ్రహము కారణము. వీళ్ళకు కుల,మత ప్రాంతీయ తత్వములు అధికము అయితే దీని ప్రభావం వల్ల ఇతరులకు నష్టం చేయరు. నైపుణ్యాని కన్నా స్నేహానికి ప్రాధాన్యతనిస్తారు. గుప్త దానాలు చేస్తారు. కళాసాహిత్య రంగాలలో ప్రఖ్యాతి సాధిస్తారు. వీళ్ళు ఏరంగంలో ఉన్నా ఆ రంగానికి న్యాయం చేస్తారు. కీర్తి గడిస్తారు. వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యంగా ఉంటారు. జీవిత చరమాంకంలో అన్ని రకాల ఐహిక సుఖాలను పరిత్యజిస్తారు. ఆరోగ్యం కొరకు ఆరోగ్య స్థిరత్వానికి సూర్య కవచం పఠించండి.

**శ్లో॥** జపాకుసుమ సంకాశం,కాశ్యపేయం మహాద్యుతిమ్ ॥
తమోరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥

**మీ జాతకంలో రవి అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## చంద్రుడు

జలకారకుడు చంద్రుడు, మనస్సుకు కారకుడు చంద్రుడు. చతుష్షష్టి కళాకోవిదుడు చంద్రుడు. జాతకంలో చంద్రగ్రహం బలంగా ఉంటే దృఢమైన మనస్సు కలిగి ఉంటారు. లేకపోతే ప్రతి విషయానికీ డిప్రెషన్‌కు లోనవుతారు. భ్రాంతి-భయము-అభద్రతాభావం నెలకొంటుంది. క్షీణ చంద్రునికి కేంద్రాధిపత్యం రావడం మంచిది. చంద్రగ్రహము బలంగా లేదని విచారించాల్సిన అవసరం లేదు. రవితో కలిసిన అమావాస్య చంద్రుడు చాలా విషయాల్లో బలవంతుడు. అయితే మనస్తత్వం ప్రత్యేకంగా, స్వార్థం పాళ్ళు అధికంగా ఉంటాయి. మానసిక రోగాలు రావడానికి కారణం



MULUGU.COM


Copyright © 2011 mulugu.com All Rights Reserved

చంద్రగ్రహమే. భవిష్యత్‌లో ఈ చంద్రగ్రహ ప్రభావం వల్ల అంటే ఇతర క్రూర గ్రహాలతో కలవడం వల్ల సముద్రం మానవుల పాలిట దుఃఖముగా మారుతుంది. జల సంబంధమైన వివాదాలు అన్ని హద్దులనూ దాటిపోతాయి. జల ఉప్రదవాలు ప్రపంచానికి పెను సవాలుగా నిలుస్తాయి. శని చంద్రుల కలయిక వల్ల క్రికెట్‌లో అసాధారణమైన ప్రజ్ఞ-ప్రఖ్యాతి లభిస్తాయి. చంద్రబుధులు కేంద్రకోణాలలో సంబంధం కలిగి ఉంటే చదరంగంలో గొప్పగా రాణిస్తారు. ఈ చంద్రుడు కర్కాటకరాశికి అధిపతి. రోహిణీ, హస్త, శ్రవణం చంద్ర గ్రహ నక్షత్రాలు. భూమి మీద ఉన్న సమస్త జలాలపై సంపూర్ణ నియంత్రణ కలిగిన వారు. చెరువులు, బావులు తవ్వేటప్పుడు ముహూర్త చక్రంలో చంద్రుడు లగ్నంలో ఉంటే చాలా మంచిది. తెలుపు రంగుకు, స్వచ్ఛమైన, ఆకర్షణీయమైన నుదురు, చక్కని పలువరుసకు చంద్రుడే కారకుడు.

మహాలక్ష్మీదేవి పూజ వల్ల రుద్రాభిషేకం చేయడం వల్ల చంద్రగ్రహ అనుకూల ఫలితాలు పొందవచ్చు. లలితకళల్లో ముఖ్యంగా నాట్యానికి, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో నిపుణతకు చంద్రుడే కారకుడు. అంతరిక్ష పరిశోధనలు, నౌకలో ఉద్యోగం, కెప్టెన్సీలకు ఈ గ్రహమే కారకుడు. గజ ఈతకు కూడా చంద్రగ్రహమే కారణం. ఈ గ్రహం అనుకూలతవల్ల ఈతలో నేర్పరితనం వస్తుంది. భౌగోళిక, ఆధ్యాత్మిక సిద్ధాంతాలను చంద్రగ్రహ జాతకులు నిర్దేశిస్తారు. తమ సిద్ధాంతాన్ని అందరూ పాటించే విధంగా దేశంలో మార్పులు తెస్తారు. మనం చాంద్రమానాన్ని అనుసరిస్తాము. అందుకే మనం చెప్పే పలికే కాలంలో కూడా స్వస్తిశ్రీ చాంద్రమానేన అని చెప్పుకుంటాము. జన్మలగ్నాత్ చంద్రుడు 6,8,12 స్థానాల్లో యోగకారకుడు కాదు. (కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప) ఇందువల్ల జలగండం ద్విచక్రవాహన గండం ఏర్పడుతుంది.

చంద్రగ్రహం ప్రతికూలంగా ఉంటే భార్యాభర్తల మధ్య విభేదాలు వస్తాయి. వివాహానికి కూడా అడ్డంకులు వస్తాయి. దీనికి పరిహారంగా మహాపాశుపత హోమం చేయాలి. చంద్రగ్రహ దశాకాలము పది సంవత్సరాలు 10 వేలు జపం చేసి చంద్రగ్రహప్రీత్యర్థం కిలోన్నర బియ్యం దానంగా ఇవ్వాలి. ఇందువల్ల చంద్రగ్రహ దోషం తొలగిపోతుంది. చంద్రగ్రహం అనుకూలంగా ఉంటే జాతకంలో చిన్నప్పటి నుండే పిల్లలు హుషారుగా ఉంటారు. చంద్రగ్రహం బాగాలేకపోతే మానసిక వికలాంగులవుతారు. కొన్నివేల జాతకాల్లో పైన చెప్పిన లక్షణాలన్నీ పరిశోధనాత్మకంగా ఋజువయ్యాయి. మూల గ్రంధాలలో లేని విషయాలు కూడా పరిశోధనలో వెల్లడైనాయి. నిర్మొహమాటంగా మాట్లాడటం ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం ద్వందార్థాలుగా మాట్లాడటం చంద్రగ్రహ జాతకుల లక్షణాలు రాజకీయరంగంలో రాణిస్తారు. లలితకళా సంబంధమైన వ్యాపారాలలో, సినిమాలలో రాణిస్తారు. అస్మావంటి రోగాలు బాధిస్తాయి. ధనం సంపాదిస్తారు. గాని మూడువంతులు సద్వినియోగం కాదు. అపాత్రదానం చేస్తారు. రహస్యంగా ఆలోచన చేసి పనికిమాలిన వాటిల్లో ధనాన్ని పెట్టుబడిపెట్టి నష్టపోతారు. స్నేహితులు అన్ని విధాలుగా లాభపడి చివరకు విరోధం పెట్టుకుంటారు. కుటుంబ సభ్యుల మాటలు వినకపోవడం పైపైన ఆడంబరాలకు మోసపోవడం తరచుగా జరుగుతుంది. లౌకిక ప్రవర్తన వల్ల వాక్చాతుర్యం వల్ల, మంచితనం వల్ల గండాలను గట్టెక్కుతారు. వివాదాలు, తగాదాలు చిలికి చిలికి గాలివాన కాకుండా జాగ్రత్త పడతారు. బాధ్యత పట్ల గౌరవం, భయం, ఉన్నన్నాళ్లు వీళ్ళని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కుటుంబానికి దూరంగా లేని జీవితాన్ని గడిపితే, వీళ్ళ జీవితం తెగిన గాలిపటం అవుతుంది. కూల్‌డ్రింక్స్, జలరవాణా, మందుల వ్యాపారంలో హోటల్ బిజినెస్‌లో రాణిస్తారు. మంచి పరిపాలనా దక్షత కలిగి ఉంటారు. పొరపాటున కూడా వీళ్ళ జీవితంలో మద్యం ప్రవేశించకూడదు. మద్యం అలవాటైతే జీవితాంతం అది అంటిపెట్టుకునే ఉంటుంది. చివరకు మింగేస్తుంది. చంద్రగ్రహ జాతకులు మంచి భక్తి, అనుష్టానము కలిగి ఉంటారు. సనాతన సాంప్రదాయాలను భయభక్తులతో జీవిస్తారు. పుత్రసంతానం పట్ల ప్రేమ అధికం.

శ్లో॥ దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవమ్ ।
నమామి శశినం సోమం। శంభోర్మకుట భూషణమ్॥

**మీ జాతకంలో చంద్రుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## బుధుడు

**ఆత్మహత్యలకు కారణమైన గ్రహమేది ?**

మానవులు జీవితం పట్ల మాధుర్యం పెంచుకుంటారు. ఆత్మహత్య ఏ కారణము చేతనైనను అది మానసిక దౌర్భల్యమగును. బుద్ధి వక్ర మార్గాన్ని బట్టినదిగా నిర్ణయించాలి. మనఃకారకుడు " చంద్రుడు" "బుద్ధి" కారకుడు బుధుడు. బుద్ధికారకుడైన బుధుడే ఆత్మహత్యకు కారకుడు.



నవగ్రహములలో ఆయుఃకారకుడు 'శని' బలహీనుడై జాతకమునందున్న అట్టి జాతకునికి అల్పాయుర్ధాయమని సాధారణ ప్రమాణము. అయుఃస్థానమై అష్టమము 8వ స్థానమున శనియున్న పరిపూర్ణ ఆయుర్ధాయము. శని వీక్షించిననూ పరిపూర్ణ అయుఃర్ధాయమే, జన్మలగ్నాత్ చంద్రలగ్నాత్ శని బలహీనుడైన ఆయుర్ భంగము అని సాధారణమైన ప్రమాణము. కాలధర్మానికి, ఆత్మహత్యలకి చాలా వ్యత్యాసం ఉంది. ఆత్మకారకుడైన " రవి " ఆత్మహత్యకు కారకుడు కాదు. నవగ్రహములలో ఆత్మహత్యకు ప్రేరేపించని వాడు - రవి " ఒక్కడే" . రవి పౌరుషం, అభిమానం కలిగిన క్షత్రియ గ్రహము. ఆత్మహత్యా యోగాన్ని ఇవ్వడు. రాజదండనకు కారకుడు.

1. **బుధునకు రాహుగ్రహ సంబంధముచే -** పురుగుమందులు త్రాగుట, ఎత్తు నుండి దూకుట, విష పూరితమైన ఇంజక్షన్స్, నాటు మందులు మ్రింగుట.
2. **బుధునకు చంద్రగ్రహ సంబంధముచే -** బావిలో దూకుట, నదిలోకి దూకుట, సముద్రంలోకి దూకుట,
3. **బుధునకు -కేతుగ్రహ సంబంధముచే -**పుణ్యక్షేత్రములో ఆత్మహత్య చేసుకొనుట, నిద్రమాత్రలు మింగుట, పొటాషియం సైనైజ్ మింగుట, పాదరసం మింగుట.


Copyright © 2011 mulugu.com All Rights Reserved

4. **బుధునకు శని గ్రహ సంబంధముచే –** రైలు కింద తలబెట్టుట, వాహనాలకు ఎదురుపోవుట, కత్తితో పొడుచుకొనుట, ఉరివేసుకొనుట.
5. **బుధునకు – కుజగ్రహ సంబంధముచే –** కంఠము తెగగ్రోసుకొనుట, నిప్పు అంటించుకొనుట, పిస్టల్‌తో పేల్చుకొనుట.
6. **బుధునకు–శుక్రగ్రహ సంబంధముచే –** అనాయాస మరణము దేనివలన ప్రాప్తించునో దానితో ఆత్మహత్య, మత్తుపదార్థాలు ప్రధానమైనవి. వాహనం, స్పీడుగా స్వయంగానే నడిపి యాక్సిడెంట్ చేసుకొనుట వలన.
7. **బుధునకు– గురుగ్రహ సంబంధముచే–** ఊపిరి బిగబట్టుట వలన ప్రాణాయామం ద్వారా జీవ సమాధి, చితిపేర్చుకొని అగ్నిసంస్కారం చేసుకొనుట.

ఇతర గ్రహసంబంధములేని యెడల బుధుడు ఆత్మహత్య బుద్ధి పుట్టించును గాని అందుకు ధైర్యము నివ్వడు ఆయుఃకారకుడైన శని బలహీనుడై బుధునికి దుష్టగ్రహ సంబంధముండి అరిష్ట దశ జరుగుచున్నప్పుడు ఇలాంటి ఆత్మహత్య యోగం సంభవం. రాహువు జాతకమందు బలవంతుడైయున్న ఆత్మహత్యా యత్నము విఫలమగును.

**ఒక్కొక్క గ్రహం వలన ఒక్కొక్క సంఘటన–**

ఆత్మహత్యకు కారణమవుతుంది. రాహువు యోగములోనున్న యెడల ఆత్మహత్య విఫలమగును. బుద్ధికారకుడైన బుధుడు ఆయుఃకారకుడైన శని యోగవంతముగా నున్నయెడల ఇట్టి దుర్యోగము ప్రాప్తించదు. ఈ రెండు గ్రహముల స్థితి బాగులేని యెడల ఏదేని సమయంలో చిన్న కారణమైనా ఆత్మహత్యకు ప్రేరేపించును. దశాబలం బాగుగాలేనప్పుడు దుష్ట మృతికి పాల్పడుదురు. శనిగ్రహ యోగము కొరకు–రుద్రాభిషేకం, మరియు రుద్రపాశుపత హోమం చేయించాలి.“ బుధుని” ప్రీతి కొరకు విష్ణు సహస్రనామ పారాయణ చేసిన యెడల సంఘటనలు తట్టుకొని నిలద్రొక్కుకోగలరు.

తదుపరి శుభయోగములు పొందే అవకాశం ఉండవచ్చు. తాత్కాలికమైన ప్రబల దుర్యోగమే ఈ “ఆత్మహత్య”. మహర్షుల పుస్తకముల ననుసరించి ఇట్టి దుర్యోగములు సులభముగా తప్పించుకొనవచ్చు. “ బ్రతికి ఉండిన సుఖంబులు బడయవచ్చునను” రీతిన మనోధైర్యము కలిగి అప మృత్యు యోగమును మానవుడు తప్పించుకొనగలడు. రాబోయే సంవత్సరములలో మనదేశంలో, ప్రపంచంలో ఆత్మహత్యల శాతం పెరుగుతుంది.

బుధుడు సామాన్య గ్రహము గోచారంలో సూర్యునితో కలిసి గాని, దగ్గరగా గాని ఉంటారు. అఖండమైన మేధస్సు, జ్ఞాపకశక్తి, చాణక్య నీతి గణితంలో ప్రజ్ఞ. పరిపాలనా దక్షత, పక్షపాత ధోరణి, ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించుట, తన తెలివి తేటలతో సంస్థను అత్యున్నత స్థానానికి తీసుకొని వెళ్ళగలడు. బుధుని జాతకుడు. చార్టెడ్ అకౌంటెంట్ కావాలన్నా, యమ్.బి.ఏలో రాణించాలన్నా, వ్యాపారం వృద్ధి చెందాలన్నా ఈ గ్రహము అనుకూలత తప్పని సరి (బుధుడు బాగా ఉన్నాడా లేదా అనునది జాతకం పరిశీలించి తెలుసుకోవచ్చు) ఇమిటేషన్ వస్తువులను తయారు చేయగలరు. పైరసీలు, డూప్లికేట్స్ చేయడంలో మహాప్రజ్ఞావంతులు. ఇతరులను అనుసరించి వాళ్ళనే దాటిపోయి వీళ్ళు ఒక సంస్థగా, సందర్భోచితంగా ప్రవర్తించడం వీళ్ళకు వెన్నతో పెట్టిన విద్య, తడుముకోకుండా అబద్ధాలు చెప్పగలరు. గణితంలో మాయాజాలం వీరి ప్రత్యేకత. సాధారణంగా దురలవాట్లకు దూరంగా ఉంటారు. ఆహార ప్రియులు, ఆశ్లేష జ్యేష్ఠ, రేవతి, నక్షత్రాలకు బుధుడు అధిపతి. బుద్ధి కారకుడు బుధుడు. సమాజంలో జీవించడానికి అవసరమైన లక్షణాలు ఈ బుధ గ్రహం వల్లనే సంప్రాప్తిస్తాయి.

**హిట్లర్ ది ఆత్మహత్యే**

వివాదాస్పదమైన హిట్లర్ మరణం– ఆత్మహత్య వల్లే సంభవించినది.
ఇందుకు వారి జాతకచక్రమందలి గ్రహస్థితి సుస్పష్టముగా తెలియజేయుచున్నది.




శ్లో॥ ప్రియంగు కళికాశ్యామం। రూపేణా ప్రతిమం బుధమ్।
సౌమ్యం సత్వ గుణోపేతం। తం బుధం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో బుధుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## గురువు (బృహస్పతి)



నవగ్రహాలలో అతి ముఖ్యమైన గ్రహము గురువు. ఈ గురుగ్రహమును బృహస్పతి అని కూడా పిలుస్తారు. ఈ గురువు ధన కారకుడు. జీవితంలో స్థిరత్వానికి, మంచి హోదా కలిగిన ఉద్యోగానికి, ఉన్నతాధికారి కావడానికి (ఐ.ఏ.యస్,ఐ.పి.యస్.) ఓ రకమైన అందానికి ఈ గ్రహమే కారణము. సమస్త శుభకార్యాలకు గురు గ్రహబలం కలిగిన ముహూర్తం చాలా అవసరం. గురుబలం లేని ముహూర్తం ప్రాధాన్యతలేనిది. ధనకారకుడు గురువే అయినప్పుడు ఈ గ్రహ ప్రాధాన్యత చెప్పడం ఎంత చెప్పినా తక్కువే. ధనమూల మిదం జగత్ అన్నారు. కనుక ఈ గ్రహం ఈ గ్రహం ప్రాధాన్యత తిరుగులేనిది అనడంలో ఆశ్చర్యం లేదు. తరతరాల విద్యా, విజ్ఞాన


Copyright © 2011 mulugu.com All Rights Reserved

పాండిత్యాలు, సనాతన సాంప్రదాయాలు, చెదరని, తరగని స్థిరాస్తులు లభించడానికి గురువే కారణం. అనువంశిక అధికారానికి, దర్పానికి, కీర్తిప్రతిష్ఠలకు ఈ గ్రహమే కారణం. భోజన ప్రియత్వం ఉంటుంది. పరిశోధనలు చేయడానికి, సమాజంలో మంచిని పెంచడానికి అబద్ధాలను సహించలేకపోవడం, కులమత, ప్రాంతీయ అభిమానాలు ఈ గ్రహం వల్లనే సంప్రాప్తిస్తాయి. సువర్ణ కారకో గురుః బంగారానికి గురువు అధిపతి ఈ గ్రహసంచార ఇతర విషేధాలను బట్టి బంగారం ధర నిర్ణయించడం జ్యోతిష శాస్త్రవేత్తలు చేస్తుంటారు. బంగారం ధర విపరీతంగా పెరుగుతుందని శ్రీ వికృతినామ సంవత్సర పంచాంగంలో (గత సంవత్సరం 2010-11) వ్రాయడం జరిగింది. పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రాలకు బృహస్పతి అధిపతి. సిద్ధాంతపరమైన విభేదాలు కుల మత సంబంధమైన విషయాలకు, గురువే కారణము. గురుగ్రహ జాతకుడు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తాను నమ్మే సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారు. సమాజంలో ఛాందసులుగా కాడా భావించబడతారు. అపారమైన శాస్త్ర పరిజ్ఞానము, జ్ఞానశక్తి, అష్టావధానం వంటివి గురుగ్రహ అనుకూలత వల్ల సంప్రాప్తిస్తాయి. న్యాయవాదులుగా కోట్లు గడించడానికి ఈ గ్రహ బలమే ప్రధానము. న్యాయమూర్తులుగా మంచి ప్రఖ్యాతి సాధిస్తారు. సంచలనాత్మక తీర్పులు ఇస్తారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తన స్థానానికి న్యాయం చేస్తారు. వృత్తి, ఉద్యోగ విషయాల్లో వీళ్ళకు అందరూ సమానమే. ఎవ్వరికీ ప్రత్యేక గుర్తింపు వెసులుబాటు ఉండదు. తన మేధస్సుతో, సలహాలతో దేవతలను అనేక సందర్భాలలో రక్షించిన దేవ గురువు బృహస్పతి. గురుగ్రహ జాతకులు మంచి వాక్పటిమ-తేజస్సు కలిగి ఉంటారు.

నిజాయితీ, సామర్థ్యం, పరిజ్ఞానం వీళ్ళ జీవితంలో ఓ భాగంగా నడుస్తుంది. ఉన్నంతలో ఇతరులకు సహాయం చేయడం. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకుండా తగిన మేరకు సలహాలు ఇస్తారు. నిర్ణయాలు తీసుకునే బాధ్యత వాళ్ళకే వదిలేస్తారు. వివాదాస్పద అంశాల జోలికి వెళ్ళరు. తెలిసో, తెలియకో కుటుంబ సభ్యులు, సంతానం కష్టాల్లో ఇరుక్కున్నా జోక్యం చేసుకోరు. తన మాట కాదన్న వాడిని జీవితాంతం శత్రువులుగానే చూస్తారు. ధనం దానికదే వస్తుంది. వీళ్ళ క్రమశిక్షణాయుతమైన పద్ధతులు, జీవన విధానం ఆచరించాలంటే కలియుగంలో సాధ్య పడదు. త్రేతాయుగం నాటి భావాలు, క్రమశిక్షణ వీళ్ళు పాటించగలరు. దేశభక్తి, దైవభక్తి,వృత్తి ఉద్యోగాల పట్ల అంకిత భావం ఉంటుంది. ఇన్ని మంచి గుణాలు ఉన్నా వీళ్ళకు కుటుంబ పరంగా మనః శ్శాంతి ఉండదు. భార్యతో విభేదాలు సంతానంతో తెగదెంపులు సంభవిస్తాయి. కుటుంబ సభ్యుల వల్ల పరువు-ప్రతిష్ఠలు దెబ్బతింటాయి. పరువు-ప్రతిష్ఠలకు ఇబ్బంది కలుగుతుంది. సంతానం, కుటుంబ సభ్యులు, భార్య ప్రతిష్ఠ దెబ్బతీయడంలో చేయకూడని పనులు చేసి ఇబ్బందులు పెడతారు.

సంతానం పండిత పుత్రః పరమ శుంఠః అను సామెతను నిజం చేస్తారు. బంధువులు ఎదురుగుండా వినయ విధేయతలు నటించి కావలసిన పనులు చక్కబెట్టుకుంటారు. పక్కకు వెళ్ళి తిట్టుకుంటారు. సహోదర, సహోదరీ వర్గానికి ధర్మబుద్ధితో వీళ్ళు చేసే సహాయం పూర్తి వ్యతిరేక ఫలితాలనిస్తాయి. కుటుంబ సభ్యులు సృష్టించే హీన చరిత్రలో బంధువులు భాగస్వాములవుతారు. స్వంత వాళ్ళను-పరాయి వాళ్ళను ఒకే గాట కట్టివేయడం వీళ్ళకు కలిసిరాని అంశంగా మారుతుంది. మనస్సులో మాట ఇతరులకు తెలియదు. పైకి మాట్లాడే మాటలే ప్రామాణికం అవుతాయి. ఈ లౌకిక సత్యాన్ని గ్రహించలేక ఇబ్బంది పడతారు. 16 వేలు గురుగ్రహ జపం-శనగలు దానం ఇవ్వాలి. నిత్యం వైష్ణవ దేవతార్చన చేయాలి.

**శ్లో॥** దేవానాంచ ఋషీణాంచ। గురుంకాంచన సన్నిభమ్।
బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిమ్॥

**మీ జాతకంలో గురువు అనుకూలంగా ఉన్నాదా? లేక ప్రతికూలంగా ఉన్నాదా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## శుక్రుడు



విలాసవంతమైన జీవితం మానవుడు గడపడానికి స్త్రీ వివాహ సౌఖ్యానికి, సుఖనిద్రకు, ఖరీదైన విలాస వస్తువుల సేకరణ, అధునాతనమైన భవంతి, బహు వాహనములు, ఎండ వేడిమి తెలియకుండా దశాబ్దాలు జీవితం గడుపుట, నూతన వస్త్రములు, నవనాగరికతకు, తగినట్లుగా వేషభాషలు, సౌందర్య ఆరాధన, ఇలాంటివన్నీ శుక్రగ్రహ ఆధీనములో ఉండును. ఒక్కమాటలో చెప్పాలంటే సర్వ ఐహిక సుఖకారకుడు శుక్రుడు. జన్మ చక్రములో శుక్రుడు తానున్న స్థితిననుసరించి తన మిత్రగ్రహములైన శని, బుధ, రాహువుల ననుసరించి తన ప్రభావాన్ని తన యోగాన్ని జాతకునికి ఇస్తాడు. భరణి, పుబ్బ, పూర్వాషాఢ శుక్ర నక్షత్రములు, వృషభరాశి, తులారాశి శుక్రగ్రహ స్వంతరాశులు, మీనరాశి, శుక్రునకు ఉచ్ఛక్షేత్రము, కన్యారాశి నీచక్షేత్రము. స్త్రీ సంతానమునకు శుక్రుడే కారకుడు. పురుష జాతకంలో కళత్రకారకుడు స్త్రీ జాతకంలో భర్తృ కారకుడు " శుక్రుడు".

ఈ శుక్రజాతకులు తమ జీవితమందు స్త్రీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చెదరు. వీరి జీవితంలో యోగ అవయోగములు ప్రధానమైన సంఘటనలు, స్త్రీలపై ఆధారపడి యుండును. భార్య, ప్రేయసి, స్నేహితురాళ్ళు, గ్రహస్థితిని బట్టి ఎవరో ఒకరు జీవితంలో ప్రధానమైన మంచి మార్పులకు కారకులగుతారు. సర్వసాధారణమైన జాతకుడు. వివాహానంతరము అత్యంత గొప్ప స్థితిని పొందుట, ధనము, సౌందర్యము కలిగిన స్త్రీ భార్యగా లభించుట శుక్రగ్రహ ప్రభావమే. ప్రేయసి ద్వారా రెండో వివాహం ద్వారా లేక స్నేహితురాళ్ళ ద్వారా సామాన్యమైన జీవితం గడుపుచున్న వారు అసాధారణమైన అదృష్టవంతులగుటకు కారణమగుచున్నది. ఈ రకమైన యోగము శుక్రుడు, యోగకారకుడైన పక్షంలో తన అధియోగాన్ని జాతకునకు తన వింశోత్తరి దశలలో ఇచ్చుచున్నాడు. శుక్ర గ్రహజాతకులు ప్రత్యేకమైన విలక్షణమైన, పదుగురిలో గుర్తింపు పొందే విధంగా వాళ్ళ ప్రవర్తన వేష భాషలు రూపము కలిగి యుంటారు. వీరు ఆలంకరణకు ప్రాధాన్యతనిస్తారు. ఉన్నదానికన్నా మరింత చక్కగా కనబడేలా ఉండడానికి ప్రయత్నిస్తారు. ఇందుకోసం ప్రత్యేక


Copyright © 2011 mulugu.com All Rights Reserved
MULUGU.COM

శ్రద్ధ. సమయం కేటాయిస్తారు. బాధలు బైటికి చెప్పరు. డాంబికము అధికమయి. భంగమగును. ఇందుకు శుక్రుని శాపమే కారణము. ఈ జాతకులు మద్యం సేవించిన పిమ్మట ఒళ్ళు అదుపు తప్పి నోటికి వచ్చినట్లుగా మాట్లాడి, అసభ్యంగా ప్రవర్తించి, విలువ గౌరవం, పోగొట్టుకుంటారు. ఆ పరిస్థితిలో కూడా మనస్సులోని రహస్యాలు మాత్రం బయటపడవు. (చంద్ర,రాహు,గ్రహ జాతకులు, శనిగ్రహ జాతకులు ఎంత మద్యం సేవించినా తొట్రుపడక నిగ్రహంతో ఉంటారు.)

శుక్రజాతకులకు గ్రూపులు కట్టడం, రాజకీయాలు లేని చోట కూడా రాజకీయాలు నడపడం, తాను ఎంత ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ, ఏ చిన్నపిల్లాడి వల్లనయినా తనకు కీడు జరుగుతుందనే భయంతో వాళ్ళని అణగ ద్రొక్కడం, తన సలహా పాటించని వారి పతనం కోరుకోవడం, ఒకే సలహా ఇద్దరికి ఇవ్వడం, వాళ్ళు గొడవపడుతుంటే తన స్వలాభం చూసుకోవడం, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగం, తన పరోక్షంలో సమాజం తన గురించి ఏమి చెప్పుకుంటుందో నిత్యం వాకబు చేయడం, నిఘాలు వేయడం, యదార్థం చెబుతామని ఎవరైనా," మీ గురించి చెడుగా మాట్లాడుతున్నారని హితవు చెబితే వాళ్ళ మీద పగ పెంచుకోవడం, భజనపరులను చేరదీయడం వాళ్ళను ప్రోత్సహించడం, శత్రువులను-తన అనుచర, మిత్ర గణంతో చక్కని వ్యూహంతో ఉమ్మడిగా ఎదుర్కోవడం, తన అవసరాల కొరకు తన స్థాయి దిగజార్చుకొని పరులను పొగడడం, సన్మాన, సత్కార సభలు జరపడం, తనకు మళ్ళీ జరిపించుకొనడం వీరి దైనందిన జీవితంలో ఒక భాగం, తన ప్రాధాన్యత తగ్గకుండా ఉండడానికి ఏదో ఒకటి అవసరం లేకపోయినా చేస్తారు. తాంబూలం పట్ల మక్కువ, సినీకళాకారులుగా, డైరెక్టర్లుగా రాణించాలంటే జాతకంలో శుక్ర గ్రహస్థితి ముఖ్యమైనది.

గంభీరమైన కంఠం, లేక కృత్రిమంగా గాంభీరముగా మాట్లాడటము, అన్యభాషయందు ప్రవేశము, భార్యపై అనురాగం మనస్సులో భయం, సెంటిమెంట్, ఫాల్స్ ప్రిస్టేజి, ఏదో ఒక గుర్తింపు ఉండే స్థానం " అతి చిన్నదైనా సరే" లేకపోతే వీరు మనుగడ సాగించలేరు. రాజకీయ రంగంలో కొంతకాలం మాత్రమే రాణించగలరు. వీరి అతి జాగ్రత్త చేటు తెస్తుంది.

పరస్త్రీలతో రహస్య ప్రవర్తనము. ప్రతి విషయము గుప్తంగా ఉంచుట, డామినేటింగ్ నేచర్, శారీరక, శ్రమ చేయకుండుట, మేధస్సుతోనే మంత్రాంగం, కాలర్ నలగకుండా సౌఖ్యమైన వృత్తి, ఉద్యోగాలు వీరికి సంప్రాప్తిస్తాయి. తల్లితో, సహోదరీ వర్గంతో అనుబంధం ఎక్కువ. సోదరులతో ఉండదు. ఆడవాళ్ళతో కలిసిపోయి వాళ్ళకు తగినట్లుగా ప్రవర్తించుట, జనులు హేళన చేసిన యెడల అదీ ఓ గుర్తింపుగా భావించి పొంగిపోవడం, స్త్రీ దేవతా భక్తి, పిసినారి తనము, దానహీనత, స్వప్రయోజనాలు ఇమిడి ఉన్న దానాలు మాత్రమే చేయుట, సామాన్యుల కష్టాలపై సామాజిక న్యాయంపై చులకన, లెక్కలేని తనము, తన స్థాయివారిని కించపరచడం, తనకన్నా అధికుల్ని కాకాపట్టడం, పూల మొక్కలు పెంచడం, కళాత్మకమైన వస్తు సేకరణ, అలంకరణ ఓర్పు తక్కువ టైమ్ పంక్చువాలిటా లేకుండుట, పుస్తకము వెనుక నుండి చదువుట (పూర్తిగా చదువరు) ఒకేసారి రెండుమూడు పనులు చేయుట, రెండు రకములు అంటే " నిక్‌నేమ్" సమాజంలో కలిగి యుండుట, చెప్పిన సమయానికి రారు. తమ అమేయ మేధస్సుతో ఎదుటివారి మనస్సులో మాట గ్రహించగల్గుట, తడుముకోకుండా అబద్ధాలు చెప్పడం, తమ సౌఖ్య విలాస జీవితాన్ని క్రమబద్ధమైన వ్యూహంతో సంతానాన్ని, భార్య ద్వారా నడిపించి, ఉన్నత స్థితికి తీసుకొనిరాగలగడం వీరి యోగ కారక లక్షణాలు. సమస్త ధర్మాలు, కర్మలు, ప్రపంచం వేరు. తన కూతురు పట్ల అనురాగం వేరు, వీరికి కలియుగంలో నవగ్రహాలలో శనికి మించి అధిక శుభయోగం ఇవ్వగల గ్రహం మరొకటి లేదు. జాతకచక్రమందు తానున్న స్థితిని అనుసరించి, వివిధ రంగాలలో యోగాన్ని తన దశలో, అంతర్దశలో ఏల్నాటి శని దశకాలంలో ఇస్తాడు. శని నిష్పక్షపాతి, సమవర్తి జనాభా సమతుల్యతను కాపాడతాడు. జన్మలగ్నవశాత్ శని యోగకారకుడైన అధిక శుభాన్ని ఇస్తున్నా భావాన్ని మాత్రం కాపాడడు. ఇదే నిష్పాక్షిక యోగం అని పిలువబడుతుంది. తాను స్థితి పొందిన భావానికి తన లక్షణాలు సమన్వితంగా ఫలితాన్నిస్తాడు సాధారణమైన వ్యక్తికి జాతకరీత్యా యోగకారకుడైనచో అధికారాన్ని సేవకుల్ని, వాహనాల్ని, సిరిసంపదల్ని ఇచ్చి తానున్న భావం సరిగాలేనప్పుడు, జాతకుడు తనకంటే పెద్దదైన స్త్రీని పెళ్ళి చేసుకోవడం, లేక కులాంతర వివాహం చేసుకుని అయిన వాళ్ళకు శత్రువై దూరంగా జీవిస్తాడు. భార్యావియోగాన్ని పొందిన జాతకుడు, ఏకాంతమైన జీవితం, అనేక మంది సేవకుల మధ్య ఉండికూడా ఒంటరితనం అనుభవిస్తారు. ఇది కళత్ర విషయంలోనే గాదు, ఏభావానికైనా, సహోదరులు, దాయాదులు, బంధువులు, ధైర్యసాహసాలు, పరువు-ప్రతిష్ఠలు, సంతానం ఆరోగ్యం పదవి, కీర్తి-కోర్టు వ్యవహారాలు దేనిమీదనైనా తన ప్రభావం, యోగాన్ని వృద్ధి చేసి భావాన్ని దెబ్బతీస్తాడు. (స్థితి సరిగ్గా లేనప్పుడు) బలహీనంగా ఉన్నప్పుడు) బలహీనుడైనా, బలవంతుడైనా యోగాన్ని ఇచ్చే విషయంలో సమర్థుడే తానున్న భావాన్ని వృద్ధి చేస్తాడా, చెడు చేస్తాడా అనేది జాతకుని వ్యక్తిగత జాతకచక్రంలో స్థితిని బట్టి ఉంటుంది. యోగభావాలను వేరు వేరుగా పరిశీలించాలి. శనిగ్రహ జాతకుడు, నైతిక ధర్మానికి ప్రాధాన్యతనిస్తాడు. వీరు చేసిన మేలు మరువరు. పదేపదే కృతజ్ఞతలు తెలుపుతుంటారు. అపకారం చేసిన వీళ్ళకు పదింతలు చెరుపు చేయనిదే వాళ్ళు విశ్రమించరు. కుంభ, విక్షిప్తభుజంగములవలె సమయం కొరకు వేచి, ఓర్పు వహించి దెబ్బతీస్తారు. శత్రువుల పట్ల క్షమాగుణం ఉండదు. వీరి జ్ఞాపకశక్తి వీళ్ళ శత్రువులకు శాపం, బిడ్డలకన్నా, కూతురు, కొడుకు వరుసైన వారిపై వీరికి ఆపేక్ష ఎక్కువ. వృద్ధుల పట్ల, స్త్రీల పట్ల శ్రద్ధ వహించి కులమత భేదాలు లేకుండా ప్రవర్తిస్తారు. దేవుళ్ళను మార్చరు. ఒకే దేవుడు లేక దేవతారాధన చేస్తారు. వీరి స్వయం కృతాపారాధం, విపరీతమైన నమ్మిక చెడు చేస్తాయి. దాంపత్య సౌఖ్యము తక్కువ ( నియంత్రణ తగ్గి సహజ మిత్ర గ్రహాలు నైసర్గిక శత్రువులైనప్పుడు) ప్రత్యర్థులు వీరిని ఏమి చేయలేరు. పట్టుదల, ప్రతీకార వాంఛ అధికము. విద్యయందు నేర్పరితనము, నిద్రలేమిని భరిస్తారు. అన్నపానాదులు లేక శ్రమించెదరు. విశ్రాంతిని దురదృష్టంగా భావిస్తారు. శని దశలో లేక ఏలిననాటి శని నడుస్తున్నప్పుడు అధికమైన శుభ సంబంధిత రాజయోగము లేక తత్ సమానమైన యోగాన్ని అనుభవిస్తారు.

శ్లో॥ నీలాంజనసమాభాసం ।రవి పుత్రం యమాగ్రజమ్।
ఛాయామార్తాండ సంభూతం।తం నమామి శనైశ్చరమ్॥

**మీ జాతకంలో శుక్రుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**


Copyright © 2011 mulugu.com All Rights Reserved
MULUGU.COM

## శని



శనైశ్చరుడు శనైః చరః-మెల్లగా సంచరించువాడుగాన ఈ పేరు కల్గినది. నవగ్రహాలలో ప్రత్యేకమైన ప్రాధాన్యత కల్గి, విశిష్టమైన లక్షణాలు కలిగిన శక్తి సంపన్నుడు. శని రుద్రాంశ కాలభైరవ ఉ-పాసన-అధిదేవత-కాలభైరవ-ప్రత్యధిదేవత-ఈశ్వరుడు (శివుడు) ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యునకు-(సంజ్ఞ) ఛాయకు జన్మించినాడు. సావర్ణి, వైవస్వత, యముడు, సత్యాఖ్యుడు-దస్రుడు ఇతని సోదరులు, యమిసోదరి. సావర్ణి, వైవస్వతుడు మనువులుగాను సత్యాఖ్యాడు, దస్రుడు అశ్విని దేవతలుగా, శనైశ్చరుడు నవగ్రహములలో నొకడిగా యమి, విరాగియై యమునా నదిగా ప్రవహిస్తున్నది. శనికి తన తల్లి ఛాయ యన్న గొప్ప భక్తి తండ్రితో ప్రబల ద్వేషము రాజగ్రహములతో విరోధము- రాచరికం పట్ల ద్వేషముగలవాడు. నియంతృత్వ వ్యతిరేకి, వేదాంతి తత్వవేత్త, తపస్వి, సమధర్మమును, సమతుల్యతను పాటించువాడు ఆయుష్కారకుడైన శని బలాన్ని పరిశీలించిన తర్వాత జాతకాలలో ఇతర అంశాలు పరిశీలించాలి. అయుర్దాయము లేకున్నప్పుడు ఎన్నియోగాలు ఉన్నా ప్రయోజనం ఏమిటి? విశేషమైన జనాకర్షణ, రాజకీయ అధికారము, ప్రజా సంబంధాలు స్వయం శక్తి, అయుర్దాయము, రహస్య జీవనముబి, సన్యాసము, నైతిక ధర్మము, దానధర్మములు, చట్ట ఉల్లంఘన, ఈశత్వము, ప్రాప్తి, ప్రతీకారము మొదలగు విషయాలు శనైశ్చరుని స్థితిననుసరించి, జాతకునికి సంప్రాప్తిస్తాయి. ప్రకృతి వైపరీత్యములు, విశేష జననాశనము, ప్రజా ఉద్యమాలు శని సంచార స్థితిననుసరించే ఉంటాయి. జన్మనక్షత్రవశాత్ కొన్ని దశలు మానవుడికి వస్తాయి. మరి కొన్ని గ్రహదశలు అసలు రావు. నడిచిన అన్ని దశలు యోగకారమైన అయితే అష్టైశ్వర్యములు సుఖసంపదలు పొందగలడు. జీవితంలో కష్టం అనేది తెలియదు. ఎవ్వరికైననూ ఏల్నాటి శని ప్రభావం తప్పదు. శని దశ అంతర్‌దశ, ఏల్నాటి శని దశాకాలములలో శని స్వతంత్రించి మహరాజయోగాన్ని, సిరి సంపదల్ని, రాజకీయ అధికారాన్ని, గొప్ప విద్యావంతుడుగాను, వ్యాపారవేత్తగాను, కళాకారునిగాను యోగమునిచ్చుచున్నాడు. సామాన్యులు అత్యంత అదృష్టవంతులగుట సంభవించుచున్నది. అనేక వేలమంది జాతకాల్లో జరుగుతున్న సంఘటనలలో ఇది స్పష్టంగా తెలుస్తోంది. ఏల్నాటి శని కాలంలో శని మహర్దశలో, లేక అంతర్దశలు ఎందరినో మంత్రులు, ధన అధికార మదాంధులు సామాన్య మానవుడు సైతం అనుభవించని దుర్భర కష్టాలు అనుభవించిన హుష్కభ్రష్టత నొందినారు. ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యము లభించడానికి శని కారకుడగుచున్నాడు. ఆగర్భ దరిద్రులు గొప్ప ధనవంతులుగాను, సామాన్యమైన వ్యాపారులు, బిజినెస్ మాగ్నెట్స్‌గాను, మేధావులుగాను, రాజకీయానికి అర్థం తెలియని వాళ్ళు మంత్రులుగాను గ్రామ పంచాయితీకి కూడా గెలవలేని వారు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అగుట ఇతర గ్రహ సంబంధం లేకుండా స్వతంత్రించి రాజయోగాన్ని ఏ రంగంలోనైనా ఇవ్వగల సమర్థుడుశని. సాధారణంగా జన స్రవంతిలో తనకు ఏ బాధకలిగినా శని పట్టిందని, గిట్టని వ్యక్తులను, శత్రువులను శనిలాగా దాపురించాడని నిందించడం శని దశ అంటే మంచిదిబి కాదనే ఉద్దేశం ఉంది. ఇది పూర్తిగా తప్పు అభిప్రాయం. శని సంబంధమైన విషయాలు తెలియని వారి భ్రమ, తెలియక చేస్తున్న వాచాదోషం. ఈ కలియుగంలో నవగ్రహాలలో శనికి మించి అధిక శుభయోగం ఇవ్వగల గ్రహం మరొకటి లేదు. జాతకచక్రమందు తానున్న స్థితిని అనుసరించి, వివిధ రంగాలలో యోగాన్ని తన దశలో, అంతర్దశలో ఏల్నాటి శని దశకాలంలో ఇస్తాడు. శని నిష్పక్షపాతి, సమవర్తి జనాభా సమతుల్యతను కాపాడతాడు. జన్మలగ్నవశాత్ శని యోగకారకుడైన అధిక శుభాన్ని ఇస్తున్నా భావాన్ని మాత్రం కాపాడదు. ఇదే నిష్పాక్షిక యోగం అని పిలువబడుతుంది. తాను స్థితి పొందిన భావానికి తన లక్షణాలు సమన్వితంగా ఫలితాన్నిస్తాడు సాధారణమైన వ్యక్తికి జాతకరీత్యా యోగకారకుడైనచో అధికారాన్ని సేవకుల్ని, వాహనాల్ని, సిరిసంపదల్ని ఇచ్చి తానున్న భావం సరిగాలేనప్పుడు, జాతకుడు తనకంటే పెద్దదైన స్త్రీని పెళ్ళి చేసుకోవడం, లేక కులాంతర వివాహం చేసుకుని అయిన వాళ్ళకు శత్రువై దూరంగా జీవిస్తాడు. భార్యావియోగాన్ని పొందిన జాతకుడు, ఏకాంతమైన జీవితం, అనేక మంది సేవకుల మధ్య ఉండికూడా ఒంటరితనం అనుభవిస్తారు. ఇది కళత్ర విషయంలోనే గాదు, ఏభావానికైనా, సహోదరులు, దాయాదులు, బంధువులు, ధైర్యసాహసాలు, పరువు-ప్రతిష్ఠలు, సంతానం ఆరోగ్యం పదవి, కీర్తి-కోర్టు వ్యవహారాలు దేనిమీదనైనా తన ప్రభావం, యోగాన్ని వృద్ధి చేసి భావాన్ని దెబ్బతీస్తాడు. (స్థితి సరిగ్గా లేనప్పుడు) బలహీనంగా ఉన్నప్పుడు) బలహీనుడైనా, బలవంతుడైనా యోగాన్ని ఇచ్చే విషయంలో సమర్థుడే తానున్న భావాన్ని వృద్ధి చేస్తాడా, చెడు చేస్తాడా అనేది జాతకుని వ్యక్తిగత జాతకచక్రంలో స్థితిని బట్టి ఉంటుంది. యోగభావాలను వేరు వేరుగా పరిశీలించాలి. శనిగ్రహ జాతకుడు, నైతిక ధర్మానికి ప్రాధాన్యతనిస్తాడు. వీరు చేసిన మేలు మరువరు. పదేపదే కృతజ్ఞతలు తెలుపుతుంటారు. అపకారం చేసిన వీళ్ళకు పదింతలు చెరుపు చేయనిదే వాళ్ళు విశ్రమించరు. కుంభ, విక్షిప్తభుజంగములవలె సమయం కొరకు వేచి, ఓర్పు వహించి దెబ్బతీస్తారు. శత్రువుల పట్ల క్షమాగుణం ఉండదు. వీరి జ్ఞాపకశక్తి వీళ్ళ శత్రువులకు శాపం, బిడ్డలకన్నా, కూతురు, కొడుకు వరుసైన వారిపై వీరికి ఆపేక్ష ఎక్కువ. వృద్ధుల పట్ల, స్త్రీల పట్ల శ్రద్ధ వహించి కులమత భేదాలు లేకుండా ప్రవర్తిస్తారు. దేవుళ్ళను మార్చరు. ఒకే దేవుడు లేక దేవతారాధన చేస్తారు. వీరి స్వయం కృతాపారాధం, విపరీతమైన నమ్మిక చెడు చేస్తాయి. దాంపత్య సౌఖ్యము తక్కువ ( నియంత్రణ తగ్గి సహజ మిత్ర గ్రహాలు నైసర్గిక శత్రువులైనప్పుడు) ప్రత్యర్థులు వీరిని ఏమి చేయలేరు. పట్టుదల, ప్రతీకార వాంఛ అధికము. విద్యయందు నేర్పరితనము, నిద్రలేమిని భరిస్తారు. అన్నపానాదులు లేక శ్రమించెదరు. విశ్రాంతిని దురదృష్టంగా భావిస్తారు. శని దశలో లేక ఏలిననాటి శని నడుస్తున్నప్పుడు అధికమైన శుభ సంబంధిత రాజయోగము లేక తత్ సమానమైన యోగాన్ని అనుభవిస్తారు.

శ్లో॥ నీలాంజనసమాభాసం ।రవి పుత్రం యమాగ్రజమ్।
ఛాయామార్తాండ సంభూతం।తం నమామి శనైశ్చరమ్॥


Copyright © 2011 mulugu.com All Rights Reserved
MULUGU.COM

**మీ జాతకంలో శని అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## రాహు- కేతువులు



జాతక చక్రం పరిశీలించునప్పుడు జాతకం గురించి ఒక నిర్ణయం తీసుకునే ముందు రాహు కేతువుల బలాబల పరిశీలన జాతకచక్రంపై వారి సంపూర్ణ నియంత్రణ, మధ్యమ, నియంత్రణ అల్ప నియంత్రణ వీటిపై స్పష్టమైన అవగాహనకు వచ్చిన తర్వాతనే జాతక ఫలితాలను చెప్పాలి. "విషయోగము అమృతయోగము" ఇవ్వగల అధికారము రాహుకేతువులు కలిగియున్నారని గుర్తుంచుకొనుట అత్యంత ఆవశ్యకము. వారు ఏయే నక్షత్రాలలో వుంటే ఏఏ ఫలితాలు ఇస్తారు? ఏ రాశిలో వుంటే ఏఏ ఫలితాలు ఇస్తారు? లగ్నవశాత్ చంద్ర లగ్నవశాత్ ఏ స్థానాలలో ఉంటే ఏఏ ఫలితాలు ఇస్తారు? ఇవన్నీ సర్వసాధారణమైన ప్రాథమిక అంశాలు. ఎన్నో జ్యోతిష్య గ్రంథాలలో వీటి గురించి వ్రాసియుంది. ఆచరణలో 90 శాతము అలా జరగడము లేదు. జాతకచక్రంలో కీలక స్థానాలు సహజ, నైసర్గిక, మిత్ర సంబంధము, ఎన్నో దశగా రాహువుదశ వచ్చింది. ఎన్నో దశగా కేతువు వచ్చింది. రాహుకేతువుల నక్షత్రములలో ఇతర గ్రహాలు ఎన్ని వున్నాయి? ఉంటే వాటి సంఖ్య ఎంత? భాగ్యాధిపతి ఎక్కడ ఉన్నాడు? రాహు కేతువుల మిత్ర గ్రహాలు ఆ లగ్నానికి (పరిశీలిస్తున్న జాతక చక్ర లగ్నానికి) శుభులా? అ శుభులా! శని కుజులు యోగ కారకులై బలంగా వుండి వీరిని నియంత్రించే స్థితిలో వున్నారా! లేక అవయోగ కారకులై రాహు కేతువుల ఫలితాలను బలపరుస్తారా! పంచమాధిపతి బలీయుడా! అట్టి బలీయుడైన పంచమాధిపతి దశ ఉన్నదా?లేదా? రాహు కేతువుల నైసర్గిక క్షేత్ర నక్షత్ర దృక్,యుతి హోర షడ్భుల విచారణలో వారు బలవంతులా? బలహీనులా? బల వంతులైన ఎడల జాతకచక్రం యందువారి ఆధిపత్యము ఏ స్థితిలో యున్నది. ఇతర గ్రహముల షడ్బల విచారణలో యోగకారకులైన వారు బలవంతులై వున్నారా? బలహీనులై యున్నారా?అట్టి వారు వీరిద్దరితో ఏవిధమైన పొంతన కల్గియున్నారు. జాతకమందు బాలారిష్ట దోషములు రాహుకేతు గ్రహ సంబంధముగా వున్నవా లేక వీరి మిత్ర, శత్రుగ్రహ సంబంధమై యున్నవా అని పరిశీలించి నవాంశమందు ఈ బల విచారణ పునఃపరిశీలించి అన్వయించి, స్థిరమైన అవగా హనకు వచ్చి ఫలితాలను చెప్పడము చేయాలి. అయితే అట్టి ఫలితాలు జాతకునికా, తండ్రికా, తల్లికా, ఇతర సహోదరీ వర్గానికా అనేది చూసి, జ్యోతిష్యశాస్త్రజ్ఞుడు ఆచి తూచి ఫలితాలు చెప్పవలసి వుంటుంది. కాలసర్ప దోషముతో కూడిన బాలారిష్టము యున్నదా! లేక అపసవ్య కాలసర్పదోషముతో కూడిన బాలారిష్టము యున్నదా! కాల సర్పము నుండి లగ్నముకాని ఏదేని గ్రహాలు కాని బయటపడినవా, అయిన వాటి బలము ఏమి? ఎంత? జాతకంలో జీవిత పర్యంతము వీరిద్దరి అవయోగాలను బయటపడిన ఆ గ్రహము నిలువ రించగలదా! లేక తత్ దశా పర్యంతము వరకేనా లేక అది కూడా కాదా!లక్ష దోషాలను రూపుమాపే పూర్ణశుభుడు బృహస్పతి లగ్నమందు ఉండగా ద్వాదశంలో రాహువు వుంటే అప్పుడు ఫలితం ఏమిటి? ఫలితం నిర్ణయించటము శాస్త్రజ్ఞునికి అగ్ని పరీక్ష వంటిది. రాశి చక్రమందు అనేక యోగములుండి నవాంశము నందు కాల సర్పదోషము ఉండిన ఎడల ఆచరణలో ఫలితాలు తారుమారు అవుతాయి. నవాంశములో కాల సర్పదోషము లెక్కించక రాశి చక్రంలో ఫలితాలే చెప్పిన ఎడల అవి ఎంతవరకు నిజం అవుతాయి? ఇలాంటి పరిస్థితులలో గృహము నందు యజమాని భార్య, పిల్లలు, విషయ ప్రాముఖ్యతను బట్టి మాతామహులు, పితామహులు, సంబంధిత విషయాల గురించి జాతకం పరిశీలించి వారందరి జాతకాలలో కూడా చెప్పదలచుకున్న ఫలితము నిర్ధారణ అయినచో యోగభావాలను విభజించి ఫలితం స్పష్టం చేయాలి. లేని యెడల ఫలితాలలో తప్పులు మార్పులు ఉంటాయి.



జాతక చక్రములో యోగములు, రాజయోగములు, ముందుగా పరిశీలించక, వాటిని పక్కనుంచి రాహుకేతువులు అమృత యోగంలో ఉన్నారా, లేక విషయోగంలో ఉన్నారా? వారు బలహీనులా, బలవంతులా అని పరిశీలించి, వారు మంచి యోగంలో ఉంటే ఇబ్బంది లేదు. కనుక జాతక ఫలితాలు తెలియజేయవచ్చును. చెడుగా ఉండి బలహీనులైన ఎడల పెద్దగా అశుభ ఫలితాలు ఇవ్వలేరు. గనుక జాతక చక్రంలోని యోగాలను కొద్దిగా తగ్గించి ఫలితాలు నిర్ణయించవచ్చును. దుర్యోగంలో ఉండి బలంగా ఉంటే శుభయోగాలు రాజయోగాలు ఖరారు చేయడం కష్టం. ఈ విషయాలు పట్టించు కొనక, దశ, అంతర్దశా ఫలితాలను చాటభారతంలా రాసుకుపోతే, జరిగే విషయాలు వాస్తవ జీవితంలో పరిశీలించాక వేరుగా ఉంటాయి. ఈ విధంగా జాతకాలు, అభాసు పాలయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రాహు కేతువుల వల్ల అవయోగం లేకుండా ఉంటే ఇతర గ్రహాలు రాజయోగం ఇచ్చినప్పుడే ఇస్తాయి. అప్పుడు యోగం అనుభవించవచ్చు.

**శ్రీ రాహుగ్రహము**

శ్లో॥ అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్దనమ్।
సింహికాగర్భ సంభూతం। తం రాహుం ప్రణమామ్యహమ్॥

**శ్రీ కేతుగ్రహము**

శ్లో॥ పలాశ పుష్ప సంకాశం తారకా గ్రహమస్తకమ్।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో రాహువు-కేతువులు అనుకూలంగా ఉన్నారా? లేక ప్రతికూలంగా ఉన్నారా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

**శ్రీ ములుగు సిద్ధాంతి గారు రచించిన రాహు-కేతువుల పుస్తకం విడుదలై ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తుంది. మీరూ చదివి మీ సందేహాలను నివృత్తి చేసుకోలరు.**


Copyright © 2011 mulugu.com All Rights Reserved

## కుజుడు



**అ**ంగారక గ్రహ అనుగ్రహం మానవ జీవితం మీద తిరుగులేని ముద్ర వేస్తుంది. ప్రతి మనిషి జీవితంలో సొంత ఇల్లు కనీస అవసరంగా మారింది. ఆ ఇల్లు కట్టుకోవడానికి కావలసింది భూమి. భూమికి కారకుడు కుజుడు, భూ సంపదల వల్ల అఖండ ఐశ్వరం లభించడానికి కుజుడే కారకుడు. వివాదంలో ఉన్న భూమిని లక్షల్లో కొని తదుపరి కోట్లలో లాభం పొందడానికి కారకుడు కుజుడే. అనేక పట్టణాలలో భూములు కొనుగోలు చేసి ఇళ్లు కట్టించి అమ్మే వ్యాపారంలో కోటాను కోట్లు గడించడానికి కుజ గ్రహ అనుగ్రహమే కారణం. నామమాత్రపు అద్దెకు 99 సంవత్సరాలు లీజుకు తీసుకొని అఖండమైన ధన సంపాదన పొందడానికి కుజుడే కారకుడు. ప్రభుత్వపరంగా నామమాత్రపు ధరలకు లేక ఉచితంగా విలువైన స్థలాన్ని పొందడం కూడా కుజ గ్రహ అనుగ్రహమే. భూమి కొనుగోలుకు నామ మాత్రపు అడ్వాన్సు ఇచ్చి మారు బేరానికి అధిక రేట్లలో అమ్ముకొని ధనం సంపాదించడం శ్రమ లేని పని దీనికీ కుజుడే కారకుడు. తనవి కాని భూములను ఆక్రమించి దొంగ దస్తావేజులు సృష్టించి సామూహికంగా అమ్మకాలు చేసి లాభం పొందడానికి అంగారకుడే కారకుడు. కుజ గ్రహ జాతకులు బంగారాన్ని అయినా వదులు కుంటారు గాని గజం స్థలాన్ని మాత్రం వదులు కోరు. దీర్ఘ కాలికంగా కోర్టులలో నలిగిన అఖండ భూమి సంపద తీర్పుల ద్వారా స్వంతం కావడం అంగారక గ్రహ అనుగ్రహమే. లిటిగేషన్‌లో ఉన్న భూమిని ఇతరులను నమ్మించి అమ్మడం కూడా కుజ గ్రహజాతకులకే చెల్లుతుంది.

ఈ గ్రహ అనుగ్రహం వల్ల రాత్రికి రాత్రి జీవన రేఖ మారిన వాళ్ళు కోకోల్లలు. సంతకం చేయడం కూడా రాని వీళ్ళ దగ్గర మేధావులు, విద్యావంతులు చేతులు కట్టుకొని, జీతం కోసం పని చేస్తారు. వేలాది ఎకరాలు బినామీ పేర్ల మీద స్వంతం చేసుకోవడం కుజగ్రహ జాతకుల లక్షణం. తాను అనుకున్న భూమిని సాధించడానికి, సామదాన భేదదండోపాయాలను ఉపయోగిస్తారు. అవసరమైతే ప్రాణాలు తీయడానికి ఎంతమాత్రం వెనుకాడరు. ఒక సారి వీళ్ళ సంపాదన భూములద్వారా మొదలైతే ఆపడం ఎవ్వరి తరం కాదు. స్వయం కృతాపరాధాలు, అత్యాశ వల్లనే వీరు దెబ్బ తింటారు. వ్యాపారం నిజాయితీగా చేసే వాళ్ళ సంఖ్య తక్కువ. **‘ కుజగ్రహం గురువుతో కలిసి లేక గురు గ్రహ నియంత్రణలో ఉంటే నీతిగా-నిజాయితీగా -స్థిరంగా భూమి వ్యాపారాలు చేస్తారు’.** లేని పక్షంలో నాసిరకం కట్టడాలు కట్టడం, ఎక్కువ ధరకు అమ్మడం చేస్తారు. చెప్పే దానికి, కట్టేదానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. కాంట్రాక్టు పనులలో కూడా నిజాయితీ ఉండదు. కూలిపోయే కట్టడాలు కట్టడంలో ప్రథమ స్థానంలో ఉంటారు కుజగ్రహ జాతకులు. పనులు చూడడానికి , కాగితాల మీద పనులు బాగుంటాయి.

వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. అందువల్ల ఎంతమంది ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టపోయినా వీళ్ళు పట్టించుకోరు. ఆంధ్రప్రదేశ్‌లో అంతగా పేరు లేని ఓ గ్రామంలో ఓ యువకుడు (సాంబశివరావు) జీవనం సాగక, వ్యవసాయంలో నష్టం వచ్చి పట్నం చేరాడు. రోడ్డు పక్కన ఓ చిన్న కాకా హోటల్ నడుపు కుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. తిండి గడవడం కష్టంగా ఉంది. ప్రొద్దుటి నించీ సాయంత్రం వరకు హోటల్ చాకిరీ తర్వాత సరుకులు తెచ్చుకోవడం, రాత్రి పొద్దుబోయి పడుకొని, తెల్లవారు జామున లేచి పిండి రుబ్బుకోవడం, ఉదయానికే అన్నీ సిద్దం చేసుకొని వ్యాపారం ప్రారంభించుడం ఇలా పడుతూ లేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సాంబశివుడు జాతకంలో కుజుడు ఉచ్ఛ స్థితిలో గురుగ్రహ దృష్టి కలిగి ఉన్నాడు. సాంబశివరావుకి ఊళ్లో పనికి రాని భూమి ఓ పదిహేను ఎకరాలు ఉంది. దానిని కవులుకు తీసుకునే నాధుడు కూడా లేక వదిలేసి పట్నం వచ్చాడు. ఒక రోజు రాత్రికి రాత్రి ఆ పొలాలకు అదృష్టం పట్టింది. వాళ్ళ వూరు కార్పొరేషన్‌లో కలిసింది. అక్కడ స్థానిక పరిస్థితుల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అందుకుంది.

ఎకరం 2 కోట్ల రూపాయలకు బ్రతిమలాడి పోటీ బడి కొన్నారు. సాంబశివుడి జీవన రేఖ మారింది. పెద్ద హోటల్ లీజుకు తీసుకున్నారు. గ్రానేట్స్ వ్యాపారం, వస్త్ర వ్యాపారం, రైస్ మిల్లు ప్రారంభించాడు. ఆర్థిక స్థితిని బట్టి ఇంతకన్నా ధన వంతుల కుటుంబం నుండి మంచి సంబంధం కుదిరింది. దాంతో మామ గారి ట్రాన్స్ పోర్ట్ వ్యాపారానికీ అధిపతి అయ్యాడు. మానవ జీవితంలో అంగారక గ్రహ అనుగ్రహం వల్ల అదృష్టం స్పష్టమయ్యేలా ఫలితాలనిస్తుంది. ఇది వాస్తవ జీవితంలో జరుగుతున్న సంఘటనల్లో ఒకటి మాత్రమే. కుజగ్రహం అనుకూలత లేని జాతకులు వివాదాస్పద భూమిని కొని, సంపాదించినది, దాని మీద పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతారు. విలువైన భూమి అన్యాక్రాంతం అవుతుంది. ఇల్లు అద్దెకిస్తారు. అద్దె రాదు. వాళ్ళు ఖాళీ చేయరు. కష్టపడి కొనుగోలు చేసిన భూమి చాలా కాలం తర్వాత వేరేవాళ్ళ దని తెలుస్తుంది. కుజ గ్రహం అనుకూలంగా లేని కారణంచేత అవసరం లేకుండా తమకు ఉన్న భూముల్ని, ఇళ్ళను అమ్ముతారు. దానికి కూడా సమయం,సందర్భం ఉండదు. అమ్మాలి అనే ఆలోచన దానిని అమలు చేయడం మూడు దంబిడీలకు ఇళ్ళను, పొలాల్ని,స్థలాల్ని అమ్మేస్తారు.

పొలం కవులు రావడం లేదని, స్థలం వల్ల ఉపయోగంలేదని, ఇల్లు పాతబడిపోయి అద్దె రావడం లేదని, రిపేరు చేయించడానికి డబ్బులేదని, ఎందుకి వన్నీ అనవసరంగా! అమ్మి బ్యాంకులో వేస్తే వడ్డీ వస్తుంది. ఇదీ వీళ్ళు చెప్పే సమాధానం, చూపించే సాకులు. బ్యాంకులో డబ్బులు వేయరు. వేసినా తీసి ఖర్చు పెడతారు. అంతే... కొంత కాలం తర్వాత అత్యంత విలువైనవి పోగొట్టుకున్నామని తెలుసుకుంటారు. అదృష్ట దేవత మొహాన తలుపులు వేశామని బాధపడతారు. కుజగ్రహం అనుకూలంగా లేనప్పుడు జాతకుడు స్థిరాస్థులు అమ్మే వరకూ నిద్రపోడు. వాళ్ళు పుట్టిన సమయాన్ని బట్టి ఇతర వివరాలను అనుసరించి కుజగ్రహం అనుకూలమా! ప్రతికూలమా! అని జ్యోతిష్కుడు నిర్ణయించి తగిన సలహాలు చెప్పాలి. ఇదే జ్యోతిష్య శాస్త్రం వల్ల కలిగే ప్రయోజనం. సాంబశివుని జాతకం చూసి పొలం అమ్మవద్దని జ్యోతిష శాస్త్ర పరంగా సలహా ఇవ్వడం జరిగింది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

శ్లో॥ ధరణీ గర్భ సంభూతం । విద్యుత్కాంతి సన్నిభౌ ।
కుమారం శక్తి హస్తంచ । తం మంగళం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో కుజుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

**శ్రీ ములుగు సిద్ధాంతి గారు రచించిన అంగారకుడు పుస్తకం విడుదలై ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తుంది. మీరూ చదివి మీ సందేహాలను నివృత్తి చేసుకోలరు.**


Copyright © 2011 mulugu.com All Rights Reserved

# రుద్రాక్ష స్వరూపములు - ధారణ

సర్వదేవతలకు ప్రియమైన రుద్రాక్ష గోళాకారము కలిగిన ఫలము యొక్క విత్తనము. దీనికి ఒక వైపు నుండి రెండో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధ రకాలుగా పేర్కొనబడ్డాయి. రుద్రాక్ష మహిమ, ప్రభావము మరియు గుణములు వాటి ముఖసంఖ్య ఆధారంగా తెలుపుతూ, ఒక్కొక్క తరహా రుద్రాక్షని ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను; ఒక్కొక్క అద్భుతగుణం ఉన్నట్లు మన పురాణ గ్రంథాలలో చెప్పబడినది.

**ఏకముఖి రుద్రాక్ష (1)**



ఏకముఖి రుద్రాక్ష అనగా ఒకే ఒక ముఖముగల రుద్రాక్ష. దీనికి ఒకే ఒక ధార ఉంటుంది. ఏకముఖ రుద్రాక్ష సాక్షాత్తు పరమశివుని యొక్క ప్రతిరూపము. ఏకముఖ రుద్రాక్ష మహత్తు, శక్తిని వర్ణింప సాధ్యము కాదు. ఇది సాక్షాత్తూ శివుని స్వరూపానికి ప్రతీక కాన, దీనిని ధరించినవారికి, కలిగియున్నవారికి ఏ విషయములోను కొరత ఉండదు. భక్తి ముక్తి రెండూ పొందవచ్చును. వ్యక్తి వికాసం, జ్ఞాన సమృద్ధి, సంపద సమకూరుతాయి. బ్రహ్మహత్యాది పాతకములు దూరమగును. సర్వ ఉపద్రవములు తొలగిపోయి, సర్వ మనోవాంఛలు తీరును. శారీరక, మానసిక రోగములన్నింటి నుంచి విముక్తి కలిగించును. పదోన్నతి సంఘములో పేరుప్రతిష్టలు ఇనుమడింపజేయును. ఈ రుద్రాక్ష పూజింపబడు గృహము లక్ష్మీ నివాసము.

**ద్విముఖి రుద్రాక్ష (2)**



ద్విముఖి రుద్రాక్ష అనగా రెండు ముఖముల రుద్రాక్ష. దీనికి రెండు ధారలుంటాయి. ఇది అర్ధనారీశ్వర స్వరూపానికి సంకేతం. శివభక్తులకు ఈ రుద్రాక్ష ధరించుట చాలా అనుకూలమైనది. దీనిని ధరించుట వలన చెడు కోర్కెలను నశింపచేసి మనస్సుకు ఏకాగ్రత, మానసిక శాంతి, తత్వ జ్ఞానము పెంపొందించును. సర్వపాప హరణము గావించిన మోక్షము మరియు వైభవములు కలుగజేయును.

**త్రిముఖి రుద్రాక్ష (3)**



త్రిముఖి రుద్రాక్ష అనగా మూడు ముఖముల రుద్రాక్ష. దీనికి మూడు ధారలుంటాయి. ఇది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపము. దీనిని ధరించుట వలన మృత్యుభయముండదు. ఇష్టదేవతకు ప్రీతిపాత్రులగుదురు.

**చతుర్ముఖి రుద్రాక్ష (4)**



చతుర్ముఖి రుద్రాక్ష అనగా నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి నాలుగు ధారలుంటాయి. ఇది బ్రహ్మదేవుని స్వరూపము. చతుర్ముఖి రుద్రాక్షదారులు సృష్టికర్తయైన బ్రహ్మదేవుని కృపకు పాత్రులగుదురు. ఈ రుద్రాక్షను కుడిచేతికిగాని, శిఖయందు గాని ధరించవలెనని అగ్ని పురాణం చెబుతున్నది. దీనిని ధరించినచో గ్రహణశక్తిని బాగా పెంపొందించును. మానసిక రుగ్మతలను తగ్గించును. విద్యార్థులకు బాగా ఉపయోగపడును.

**పంచముఖి రుద్రాక్ష (5)**



పంచముఖి రుద్రాక్ష అనగా అయిదు ముఖముల రుద్రాక్ష. దీనికి అయిదు ధారలుంటాయి. ఇది శివుడి స్వరూపముగా భావించే కాలాగ్ని రుద్రుడు. ఇది పంచభూతముల రూపము. దీనిని ధరించినవారు శివుని కృపను పరిపూర్ణముగా పొందగలరు.

**షణ్ముఖి రుద్రాక్ష (6)**



షణ్ముఖి రుద్రాక్ష అనగా ఆరు ముఖముల రుద్రాక్ష. దీనికి ఆరు ధారలుంటాయి. ఇది స్కంధునితో సమానము. ఇది కార్తికేయ (కుమారస్వామి) స్వరూపము. దీనిని ధరించిన బ్రహ్మహత్యాది పాపములు దూరమగును. సర్వసుఖములు ప్రాప్తించును. టి.బి., రక్తపోటు (బ్లడ్‌ప్రెషర్), ఆస్త్మా, గ్యాస్‌ట్రబుల్ వంటి జబ్బుల నుండి కాపాడుతుంది. అంతేకాక జ్ఞానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కలుగును. విద్యార్థులకు చాలా ఉత్తమమైనది.

**సప్తముఖి రుద్రాక్ష (7)**



సప్తముఖి రుద్రాక్ష అనగా ఏడు ముఖములు గల రుద్రాక్ష. దీనికి ఏడు ధార లుంటాయి. సప్తముఖి రుద్రాక్ష లక్ష్మీ స్వరూపమనియు, సప్తర్షుల స్వరూపమనియు చెప్పబడినది. దీనిని ధరించిన వారు లక్ష్మీ కటాక్షమును పొందినవారై వ్యాపార ఉద్యోగములందు ఉన్నత స్థానమును పొందెదరు.

**అష్టముఖి రుద్రాక్ష (8)**



అష్టముఖి రుద్రాక్ష అనగా ఎనిమిది ముఖముల రుద్రాక్ష. దీనికి ఎనిమిది ధారలుంటాయి. ఇది ప్రమథ గణాధిపతి విఘ్నేశ్వరుని స్వరూపము. దీనిని ధరించిన వారికి సకల కార్యములందు పూర్ణ ఫలితము లభించును. తలపెట్టిన కార్యములు నిర్విఘ్నముగా పూర్తి చేయగలరు. శక్తిసామర్థ్యములు, బుద్ధి పెంపొందును.

MULUGU.COM


Copyright © 2011 mulugu.com All Rights Reserved

**నవముఖి రుద్రాక్ష (9)**



నవముఖి రుద్రాక్ష అనగా తొమ్మిది ముఖముల రుద్రాక్ష. దీనికి తొమ్మిది ధారలుంటాయి. నవముఖి రుద్రాక్ష దుర్గా స్వరూపమునకు ప్రతీక. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఈ రుద్రాక్ష ధారణ వలన దుర్గాదేవి కృపకు పాత్రులగుదురు. దీనిని ధరించిన మృత్యుభయము పోయి సర్వసుఖములు అనుభవింతురు. ఈ రుద్రాక్ష అత్యంత ఫలదాయకము మరియు శుభప్రదము అయినది. ఆత్మబలము పెంపొందించి ఆరోగ్యముగా నుంచును.

**దశముఖి రుద్రాక్ష (10)**



దశముఖి రుద్రాక్ష అనగా పది ముఖముల రుద్రాక్ష. దీనికి పది ధారలుంటాయి. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఇది జనార్ధనైన విష్ణుమూర్తి స్వరూపము. దీనిని ధరించిన వారికి సమస్త మానసిక రుగ్మతలు తొలగిపోయి జ్ఞానము, ఆత్మశక్తి, కార్య కుశలత పెంపొందును. రాజకీయ రంగమున పేరు ప్రతిష్టలు పెరుగును.

**ఏకాదశముఖి రుద్రాక్ష (11)**



ఏకాదశముఖి రుద్రాక్ష అనగా పదకొండు ముఖముల రుద్రాక్ష. దీనికి పదకొండు ధారలుంటాయి. ఇది శివ స్వరూపమైన ఏకాదశ రుద్రరూపానికి ప్రతీక. ఇదికూడా అరుదుగా లభించే రుద్రాక్ష. ఎవరికైతే ఏకముఖి రుద్రాక్ష లభించదో అట్టివారు ఏకముఖి స్థానములో దీనిని ధరింపవచ్చును. వారి గృహము ఎల్లవేళలా సంతోషముతో యుండి వారి కుటుంబ సభ్యులు కూడా సమాజంలో గౌరవింపబడుదురు. దీనిని శిఖయందు ధరించిన వెయ్యి అశ్వమేధ యాగములు చేసిన ఫలము, చంద్రగ్రహణ సమయంలో దానము చేసిన పుణ్యప్రాప్తి లభించును.

**ద్వాదశముఖి రుద్రాక్ష (12)**



ద్వాదశముఖి రుద్రాక్ష అనగా పన్నెండు ముఖముల రుద్రాక్ష. దీనికి పన్నెండు ధారలుంటాయి. ఇది ప్రపంచము నందలి అంధకారమును పారద్రోలి సమస్త ప్రాణికోటి మనుగడకు ఆధారమైన సూర్యభగవానుని స్వరూపానికి ప్రతీక. దీనిని ధరించిన సూర్యకృపను పొందినవారై తేజస్సు కలిగి, వారి అదృష్టము సూర్యకాంతివలె ప్రకాశించును. దీనిని ధరించిన వారు మిక్కిలి గౌరవింపబడి ఎల్లవేళలా సంతోషముగా యుందురు.

**త్రయోదశముఖి రుద్రాక్ష (13)**



త్రయోదశముఖి రుద్రాక్ష అనగా పదమూడు ముఖముల రుద్రాక్ష. దీనికి పదమూడు ధారలుంటాయి. త్రయోదశముఖి రుద్రాక్ష దేవతల రాజైన ఇంద్రుని స్వరూపానికి ప్రతీక. అందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారిపై అందరి దేవతల కృపా కటాక్షములు లభించును. ఇంద్రుడు ప్రధాన దేవత అయినందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారి కోరికలు ఫలించును.

**చతుర్ధశముఖి రుద్రాక్ష (14)**



చతుర్ధశముఖి రుద్రాక్ష అనగా పధ్నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి పధ్నాలుగు ధారలుంటాయి. చతుర్ధశముఖి రుద్రాక్ష పరమశివుని స్వరూపానికి ప్రతీక. ఉపనిషత్తులలో ఇది శివుని నేత్రంగా చెప్పబడినది. ఇది కూడా అరుదుగా లభించే రుద్రాక్ష. దీనిని ధరించిన వారికి ఏ విధమైన కష్టములు రావు. అన్ని పాపములు వెంటనే పోవును. అన్ని రకముల వ్యాధులు వెంటనే శాంతించును. ఆరోగ్యము ప్రాప్తించును. భక్తి, ప్రేమ, దయాగుణములు పెంపొందును. ఇది ఏకముఖ రుద్రాక్ష వలె పవిత్రమైనది.

**గౌరీశంకర రుద్రాక్ష**



రెండు రుద్రాక్షలు సహజకృతిలో జంటగా కలిసి (అతుక్కుని) ఉండే దానిని గౌరీశంకర రుద్రాక్ష అని అంటారు. ఇది ఆదిదంపతులయిన పార్వతీ పరమేశ్వరుల స్వరూపానికి ప్రతీక. గౌరీశంకర రుద్రాక్ష శక్తివంత మయినది. ఇది ఏకముఖి రుద్రాక్ష లోటును తీర్చగల రుద్రాక్ష. దీనిని ఇంటిలో పూజామందిరము, ధనము ఉంచే పెట్టెలో ఉంచితే శుభములు కలుగును. దీనిని కలిగిన గృహము సుఖ సంతోషములతో విరాజిల్లును.

**ప్రకటనలు చూసి మోసపోవద్దు**

**రుద్రాక్ష పవిత్రతపట్ల ఎవ్వరికీ అపనమ్మకం లేదు కానీ! వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏది అది ఎక్కడ లభిస్తుంది అన్నదే! వంద సంవత్సరములకు పైగా శైవసంబంధిత క్రతువుల పరిజ్ఞానం, రుద్రాక్షల పట్ల స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి ములుగు వంశం వారు ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త పండిట్ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు గారి పర్యవేక్షణలో స్వచ్ఛమైన అన్ని ముఖాల రుద్రాక్షల కొరకు సంప్రదించండి.**

**శ్రీ శివజ్యోతి జ్యోతిష్యాలయం**

MULUGU.COM


Copyright © 2011 mulugu.com All Rights Reserved

# వివిధ హోమాలు ఫలితాలు

"అగ్నిముఖావై దేవాః" అగ్నిముఖముగానే సమస్తమైనటువంటి దేవతారాధనలు జరుగుచున్నవి. వైదికాగ్ని యందు మంత్రపూర్వకముగా ఆయా దేవీదేవతలను ఆవాహన చేసి తత్ దేవతలను సంతృప్తిపరచు విధానమే హోమము. వివిధ కోరికలను అనుసరించి వివిధమైన హోమములు చెప్పబడినవి. ఆయా హోమములు చేయటం వలన పరమేశ్వరానుగ్రహమునననుసరించి ఆయా కోరికలు సిద్ధిస్తాయి.

**లక్ష్మీగణపతి హోమము**

ఐశ్వర్యసిద్ధికి, ఆటంకములు లేకుండా కార్య విజయమునకు, ఇంటర్వ్యూలు మొదలైన వాటికి వెళ్ళే ముందు, విదేశీయత్నములు చేయుటకు పూర్వము, పదేపదే ఆటంకములు కలుగుచున్నప్పుడు, అధికారుల మెప్పునకు ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితములు కలుగుతాయి. గణపతిస్వామి చతుర్థీ ప్రియుడు గనుక చవితినాడు ఈ హోమము చేయించుకొనడము విశేషము.

**ఋణవిమోచక గణపతి హోమము**

ఋణపీడ అధికముగా ఉన్నప్పుడు దారిద్ర్యబాధ తీరుటకు, ఋణ ప్రయత్నములు చేయుటకు ముందు శుక్రవారం చవితి తిథి కలిసిననాడు ఈ హోమము చేయించడం వలన మంచి ఫలితాలు పొందవచ్చు.

**రుద్రపాశుపత హోమము**

పాశుపత ప్రక్రియలో తిరుగులేనిది. ఈ పాశుపత హోమము చేయించడము వలన పరమేశ్వరుడి పూర్ణానుగ్రహం లభిస్తుంది. వివిధ రకాల బాధలు, తీవ్రమైన కష్టాలు, తెలిసీ తెలియక చేసిన పాపాలు పటాపంచలైపోతాయి. చతుర్దశి సోమవారం కలిసిన తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**మన్యుపాశుపత హోమము**

శత్రుపీడా పరిహారానికి శత్రువులపై విజయమునకు, శత్రుస్తంభనకు, తీవ్రమైన గ్రహబాధల నుండి ఉపశమనము పొందుటకు, వ్యతిరేక ఫలితాల నుండి తప్పుకొని అనుకూల ఫలితాలు సాధించడానికి, కోర్టుకు సంబంధించిన వ్యవహారములలో విజయం పొందడానికి ఈ హోమము ఎంతో ఉపకరిస్తుంది. శనివారంనాడు ఈ హోమం చేయడం చాలా మంచిది.

**కుబేర పాశుపత హోమము**

వ్యాపారాభివృద్ధిని, ఐశ్వర్యమును కలుగజేసే ఈ హోమము లక్ష్మీప్రదము. ఐశ్వర్యాధిదేవత అయిన కుబేరునకు సంబంధించినది. పెద్ద మొత్తములో బ్యాంక్‌లో డబ్బు నిల్వ చేయునప్పుడు ఈ హోమము చేయించుకొనడము మంచిది. ఆర్థిక పురోగతి కోరుకునే వారు స్థిరమైన ఐశ్వర్యమునకు స్వాతి నక్షత్రం శుక్రవారం కలిసిననాడు ఈ హోమము చేయించుకొనుట వలన మంచి ఫలితాలు సాధించవచ్చు.

**అమృత పాశుపత హోమము**

అపమృత్యు యోగమును నివారించి అఖండ ఆయురారోగ్యములను ప్రసాదించే అద్భుతమైన హోమమే అమృత పాశుపత హోమము. తీవ్రమైన అనారోగ్యము, విష జ్వరాలు, ఆరోగ్యపరముగా సంభవించే వివిధ రకాల బాధల నుండి విముక్తి పొందుటకు దీర్ఘాయువునకు ఈ హోమము ఉపకరిస్తుంది. మృత్యుంజయ మహామంత్రజపము చేసి ఈ హోమము చేయుటవలన మంచి ఫలితం సిద్ధిస్తుంది.

**కన్యాపాశుపత హోమము**

వివాహము ఆలస్యమవుతున్నప్పుడు, జాతకము నందలి వైవాహిక భావ దోష పరిహారము కొరకు ఈ హోమము చేస్తారు. ఈ హోమము చేయుట వలన శీఘ్రగతిన వివాహ సంబంధములు కుదురుతాయి. యువతీ, యువకులకు కళ్యాణయోగమును సంప్రాప్తింపజేసే శుభప్రద హోమమే కన్యాపాశుపత హోమము.

**నవగ్రహ పాశుపత హోమము**

వ్యతిరేక దిశలో దశాంతర్దశనాథులు ఉన్నప్పుడు అనేకమైన గ్రహములు వ్యతిరేక స్థానములలో ఉన్నప్పుడు తీవ్రమైన గ్రహపీడ కలిగినప్పుడు గ్రహమౌఢ్యములో జన్మించినప్పుడు నవగ్రహ దుష్ఫలితముల నుండి రక్షణ పొందుటకు నవగ్రహముల పూర్ణానుగ్రహమునకు ఈ హోమము ఉపకరిస్తుంది. పుష్యార్క సప్తమీ యోగము నాడు ఈ హోమము విశేష ఫలప్రదము.

**అఘోరపాశుపత హోమము**

ఎంతో శక్తివంతమైనది. ఈ ప్రక్రియ తెలిసినవారు చాలా అరుదు. ప్రయోగ బాధల నుండి విముక్తి పొందడానికి ఇంతకు మించిన మార్గం లేదు. శతృపీడా పరిహారార్థం, జాతకము నందలి ఏలిననాటి శని, అర్ధాష్టమ శని, శని మహర్దశ, శని అంతర్దశా సత్ఫలితాలకు ఈ హోమము ఉపయుక్తమైనది. శనివారం పుష్యమీ నక్షత్రము చతుర్దశినాడు ఈ హోమము చేయుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**మహాపాశుపత హోమము**

పాశుపతములలో మహాపాశుపతమునకు అత్యున్నతమైన స్థానం ఉన్నది. ఈ హోమము చేయుట వలన శివానుగ్రహం సిద్ధిస్తుంది. జాతకముననుసరించి ఉండే పదహారు విధములైన


Copyright © 2011 mulugu.com All Rights Reserved

కాలసర్పదోషముల నుండి రక్షణ పొందుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. విధివిధానముగా ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**భృగు పాశుపత హోమము**

భృగు షట్క దోషము, భృగాష్టమ దోషము, షష్ఠాష్టక దోషము ఉన్నప్పుడు, జీవితములో విలాసములకు, సుఖములకు కారకుడైన శుక్రుని యొక్క వ్యతిరేక ఫలితముల నుండి రక్షణ పొందుటకు భృగు పాశుపత హోమము ఉపకరిస్తుంది. స్వాతి నక్షత్రం శుక్రవారంనాడు ఈ హోమము చేయుట అత్యంత శుభప్రదం. శుక్రమౌఢ్యములో జన్మించిన వారు ఈ హోమము చేయించుకొనుట మంచిది. ఈ హోమము ద్వారా శుక్ర దశాంతర్దశలు నడుస్తున్నవారు సత్ఫలితములు పొందవచ్చు.

**మేధాదక్షిణామూర్తి హోమము**

మేధాదక్షిణామూర్తి హోమము చేయుట వలన విద్యాభివృద్ధి కలుగుతుంది. మేధస్సు పెరుగుతుంది. ముఖవర్ఛస్సు పెంపొందుతుంది. సమయస్ఫూర్తి ఏర్పడుతుంది. వివేకము సత్ప్రవర్తన పెంపొందుతాయి. తీవ్రమైన ఒత్తిడుల నుండి విముక్తి కలిగి మనశ్శాంతి ఏర్పడుతుంది. కార్తీక పౌర్ణమినాడు ఈ హోమము చేయించడం వలన సత్ఫలితాలు కలుగుతాయి.

**సుదర్శన హోమము**

వైష్ణవంలో ఎంతో విశిష్టమైనది సుదర్శన హోమము. ఏ దారీ తోచనప్పుడు ఈ హోమము చేయుట వలన సరియైన మార్గము లభిస్తుంది. శత్రుబాధల నుండి విముక్తికి సమస్తమైన భూత, ప్రేత, పిశాచ బాధా నివారణకు, ప్రయోగముల నుండి రక్షణకు, ఉద్యోగపరంగా వచ్చే చిక్కుల నుండి రక్షణ పొందడానికి ఉపయుక్తమైన హోమము.

**సరస్వతీ హోమము**

విద్యాధిదేవత అయిన సరస్వతీ హోమము చేయించుకొనడం వలన విద్యా లాభం కలుగుతుంది. వ్యాకరణము, సంగీతము, సాహిత్యము, వీణా, వేణువు, మొదలైన సాంప్రదాయ వాయిద్యములలో, సంగీత కళలలో ప్రావీణ్యత, మనో నిర్మలత్వము, చక్కని వాక్కు లభిస్తాయి. మూలా నక్షత్రంనాడు ఈ హోమము చేయించడం విశేషం.

**చండీ హోమము**

నవరాత్రులలో మహర్నవమినాడు ఈ హోమము చేయడం ఆచారంగా వుంది. అపరాజితగా పేరు పొందిన చండీ హోమం చేయించడం వలన రాజకీయాలలో గెలుపు, ఉద్యోగ పదోన్నతి అసక్యమైన కార్యముల యందు సహితము విజయము సిద్ధిస్తాయి. రాహుగ్రహ పీడా పరిహారానికి ఇంతకు మించిన మంచి మార్గం లేదు. "కలౌచండి వినాయకౌ" కలియుగంలో చండీ, వినాయకులు ప్రత్యక్ష ఫలప్రదులు.

**మహాలక్ష్మీ హోమము**

అష్టైశ్వర్యములకు అధిదేవతైన మహాలక్ష్మీ హోమము విధివిధానముగా చేయుట వలన సిరిసంపదలు ధనధాన్య సమృద్ధి శుభయోగము, అదృష్టము, అఖండ సౌభాగ్యము, ఓజస్సు, తేజస్సు కలుగుతాయి. దీపావళి పండుగనాటి అర్థరాత్రి ఈ హోమం చేయడం వలన లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది. మాసములలో శ్రావణ మాసము, నక్షత్రములలో స్వాతి, శ్రవణా నక్షత్రములు ఈ హోమమునకు విశేషమైనవి.

**మహాకాళీ హోమము**

అపమృత్యునివృత్తికి, అంతఃశత్రు బహిఃశత్రు బాధా నివారణకు, ప్రయోగ బాధా నివృత్తికి, భూత, ప్రేత, పిశాచా ఉగ్రగ్రహ పీడా పరిహారానికి, భూత, భవిష్యత్ వర్తమానములలో రక్షా కవచమై రక్షించే అద్భుతమైన మహత్తర శక్తివంతమైనటువంటి హోమము మహాకాళీ హోమము. ఈ హోమము సాయంసంధ్యా సమయంలో చేయడం చెప్పదగినది. శాంతి కర్మలయందు చంద్రకళలు వృద్ధి చెందుతున్నప్పుడు ఉగ్రకర్మలయందు చంద్రకళలు క్షీణించినప్పుడు ఈ హోమము చేయాలి.

**వనదుర్గాంబ హోమము**

తిరుగులేని సత్ఫలితాలను ఇచ్చే హోమములలో శిరోమణి వంటిది వనదుర్గాంబ హోమము. ఆశ్వీయుజ కార్తీక మాసములు ఈ హోమమునకు విశేషమైనవి. ఉన్నత పదవీ యోగము, విదేశీ యానము, చిరకాలముగా తీరని వివాదాలు, కోర్టు తగాదాలు, వ్యతిరేక గ్రహస్థితి, సర్వగ్రహ బాధా పరిహారానికి శుభపరంపరకు అన్నివిధములైన బాధలు, భయాలు, పీడలు తీరి శాంతి సంతోషం చేకూరుటకు దేవీకృపకు విశేషమైన హోమము.

**అశ్వారూఢాంబా హోమము**

ఈ హోమము గురించి తెలిసినవారు చాలా అరుదు. అశ్వారూఢాంబా హోమము చేయించుట వలన సంఘములో గౌరవ ప్రతిష్ఠలు, పేరు, పలుకుబడి, అధికారుల మెప్పు, ఉన్నత పదవి, విలాసవంతమైన వస్తు సమృద్ధి, అఖండ కీర్తితో కూడిన ఐశ్వర్యము, అన్నీ సమృద్ధిగా చేకూరుతాయి. విశేషించి వ్యాపార స్థానమునకు, పేరు ప్రఖ్యాతులు రావడానికి, వ్యాపారము లాభదాయకముగా సాగుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. పౌర్ణమీ తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**గమనిక :- హోమము యొక్క ఫలము కచ్ఛితముగా నిర్దేశించగలిగినవాడు ఆ పరమేశ్వరుడే! మనది కేవలం ప్రయత్నం మాత్రమే.**

సంప్రదించవలసిన చిరునామా : **శ్రీ శివజ్యోతి జ్యోతిష్యాలయం**


Copyright © 2011 mulugu.com All Rights Reserved